




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సంపుటి 6 | సంచిక : 251 | పేజీలు : 8 | వెల : రూ.4/- | 13-12-2022

Circulated at : Hyderabad Rangareddy Nalgonda MahaboobNagar Medak Khammam Karimnagar Warangal Nizamabad Adilabad


### విజయవాడ మెట్రోపై

## జగన్ ప్రభుత్వం అలసత్వం



**అమరావతి:** విజయవాడ మెట్రో పై జగన్ ప్రభుత్వం అలసత్వం వహిస్తోంది. తప్పంతా జగన్ ప్రభుత్వానిదేనని కేంద్ర ప్రభుత్వం చెబుతుంది. విజయవాడ మెట్రోరైలు ప్రాజెక్ట్ కోసం ఏపీ సర్కార్ నుంచి ప్రతిపాదన సమర్పించలేదని కేంద్రం పేర్కొంది. ఎంపీ కనకమేడల ప్రశ్నకు కేంద్రమంత్రి కౌశల్‌కిషోర్ లిఖితపూర్వక జవాబు ఇచ్చారు. 2017 మెట్రో రైలు విధానానికి అనుగుణంగా నిధుల సేకరణ, లను ఆయా రాష్ట్రాలే తయారు చేయాల్సి ఉంటుందని కేంద్రం పేర్కొంది. కొత్త మెట్రో విధానానికి అనుగుణంగా ప్రతిపాదన పంపాలంటూ... రాష్ట్రాన్ని కోరినా ఇప్పటి వరకు సమర్పించలేదని కేంద్ర తెలిపింది.

## ఆదుకోవాలని ఎందుకు చెప్పరు?: పవన్

**తుపాన్ బాధిత రైతులకు తక్షణమే ఆర్థికసాయం అందించాలని జనసేన అధినేత పవన్ సూచించారు**



**అమరావతి:** తుపాన్ బాధిత రైతులకు తక్షణమే ఆర్థికసాయం అందించాలని జనసేన ) అధినేత పవన్ కల్యాణ్ సూచించారు. మద్దతుధర, ప్రభుత్వ సహకారాలు అందక తీవ్రఇబ్బందుల్లో రైతులు ఉన్నారని తెలిపారు. తుపాన్ ధాటికి లక్షలాది ఎకరాల్లో పంటలు నీటిపాలయ్యాయన్నారు. మంత్రులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు ఎందుకు ధైర్యం చెప్పట్లేదు?, ప్రత్యర్థులను తిట్టడానికి నేతలకు స్క్రిప్ట్‌లు పంపే తాడేపల్లి పెద్దలు రైతులను ఆదుకోవాలని తమ నేతలకు ఎందుకు చెప్పరు? అని ఆయన ప్రశ్నించారు.



### గుజరాత్ ముఖ్యమంత్రిగా

## భూపేంద్ర పటేల్ ప్రమాణ స్వీకారం

**గాంధీ నగర్ :** భారతీయ జనతా పార్టీ నేత భూపేంద్ర పటేల్ గుజరాత్ 18వ ముఖ్యమంత్రిగా సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ ఆచార్య దేవవ్రత్ ఆయన చేత ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కేంద్ర హోం మంత్రి అమిత్ షా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ , కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. భూపేంద్ర పటేల్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం వరుసగా ఇది రెండోసారి.రాష్ట్ర రాజధాని నగరంలోని నూతన సచివాలయం సముదాయంలో ఉన్న హెలిపాడ్ మైదానంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారిలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు

వివరాలు 2 లో..

### భారత్, చైనా దళాల మధ్య

## తవంగ్‌లో ఘర్షణ...

- ఇరు వర్గాలకు గాయాలు...



**న్యూఢిల్లీ :** దుష్ట చైనా తన దుస్తంత్రాన్ని మళ్లీ ప్రయోగించింది. డోక్లాం, గాల్వన్ ప్రాంతాల్లో ఘర్షణల తర్వాత ఇప్పుడు అరుణాచల్ ప్రదేశ్ )లోని తవంగ్ ప్రాంతంలో భారత సైనికులతో ఘర్షణకు దిగింది. ఈ సంఘటన డిసెంబరు 9న జరిగినట్లు ఆలస్యంగా వెలుగు చూసిన సమాచారం ప్రకారం తెలుస్తోంది. ఈ ఘర్షణలో ఇరు దేశాల సైనికులు గాయపడినట్లు సమాచారం.విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా వెల్లడించిన వివరాల ప్రకారం, అరుణాచల్ ప్రదేశ్‌లోని తవంగ్ ప్రాంతంలో డిసెంబరు 9న భారత్-చైనా

వివరాలు 2 లో..

### సీఎల్పీ నేత భట్టి విక్రమార్క

## కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్:** సీఎల్పీ నేత భట్టి విక్రమార్క తో కాంగ్రెస్ నేతల భేటీ ముగిసింది. అయితే ఈ సమావేశంలో భట్టి కీలక వ్యాఖ్యలు చేశారు. కమిటీ కూర్పు కోసం తనను కూడా సంప్రదించలేదన్నారు. పార్టీకి పీసీసీ చీఫ్, సీఎల్పీ నేత ఇద్దరూ ముఖ్యమేనని పేర్కొన్నారు. కమిటీల ఏర్పాటులో తనను ఎందుకు సంప్రదించలేదో తెలియదన్నారు. కాగా పార్టీ పదవుల పట్ల అసంతృప్తి ఉందని పలువురు నేతలు తనను కలిశారని చెప్పారు. ఈ విషయాన్ని పార్టీ దృష్టికి తీసుకెళ్తానని చెప్పానని తెలిపారు. పార్టీ పదవులపై సీనియర్ నేతల్లోనూ అసంతృప్తి ఉందన్నారు. ఈసారి ఎలాంటి కసరత్తు చేయకుండా పీసీసీ కమిటీలను ప్రకటించారని వ్యాఖ్యానించారు.

## పోలవరం అంచనా వ్యయం 47,725 కోట్లు..

### వరదల కారణంగా నిర్మాణ పనుల్లో జాప్యం



న్యూఢిల్లీ, పోలవరం సాగునీటి ప్రాజెక్ట్ అనుకున్న సమయంలోగా పూర్తికాకపోవచ్చునని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. 2020, 2022లో సంభవించిన భారీ వరదల కారణంగా నిర్మాణ పనుల్లో జాప్యం చోటుచేసుకుందని వెల్లడించింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్, తెలుగుదేశం ఎంపీ కనకమేడల రవీంద్ర కుమార్ విడివిడిగా ఈ ప్రాజెక్టుపై అడిగిన ప్రశ్నలకు కేంద్ర జలశక్తి శాఖ సహాయ మంత్రి బిశ్వేశ్వర్ తుడు లిఖితపూర్వక సమాధానాలిచ్చారు. ఆ ప్రకారం మార్చి 2024 నాటికి పోలవరం ప్రాజెక్టును, జూన్ 2024 నాటికి డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ పనులు పూర్తిచేయాలన్నది లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. భారీ వరదల కారణంగా నిర్మాణ పనుల్లో నెలకొన్న జాప్యంతో పనులు పూర్తిచేయడానికి నిర్దేశిత లక్ష్యం కంటే మరికొంత అదనపు

వివరాలు 2 లో..

## కళ్ల నుంచి నీళ్లు కాదు, నిప్పులు వస్తాయి..

### భయపడేదే లేదన్న ఎమ్మెల్సీ కవిత



కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంపై టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నిప్పులు చెరిగారు. తెలంగాణ ఆడపిల్లల కళ్ల నుంచి నీళ్లు రావు, నిప్పులు వస్తాయని తేల్చిచెప్పారు. వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు, ముందుకు వెళ్లాలని, తెలంగాణ ఉద్యమం తరహాలో కొత్త ఉద్యమాన్ని ప్రారంభిద్దామని తెలంగాణ జాగృతి కార్యకర్తలకు కవిత పిలుపునిచ్చారు. తెలంగాణ జాగృతి

వివరాలు 2 లో..

## దేశాన్ని అప్పుల కుప్పగా మార్చేశారు..

### బీజేపీ సర్కారుపై రేవంత్ ధ్వజం



**న్యూఢిల్లీ, :** భారతీయ జనతా పార్టీ దేశాన్ని అప్పుల కుప్పగా మార్చేసిందని మల్కాజిగిరి ఎంపీ (కాంగ్రెస్) రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఎనిమిదేళ్ల మోదీ పాలనలో భారతీయ కరెన్సీ విలువ రికార్డు స్థాయిలో పతనమవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అంశంపై రేవంత్ రెడ్డి సోమవారం లోక్‌సభలో ఓ ప్రశ్న సంధించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ సమాధానమిచ్చే సమయంలో వాగ్వాదం చోటుచేసుకుంది. తెలంగాణ నేతల హిందీ

వివరాలు 2 లో..

# పోలవరం అంచనా వ్యయం 47,725 కోట్లు..

## వరదల కారణంగా నిర్మాణ పనుల్లో జాప్యం

**న్యూఢిల్లీ,** పోలవరం సాగునీటి ప్రాజెక్ట్ అనుకున్న సమయంలోగా పూర్తికాకపోవచ్చునని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. 2020, 2022లో సంభవించిన భారీ వరదల కారణంగా నిర్మాణ పనుల్లో జాప్యం చోటుచేసుకుందని వెల్లడించింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్, తెలుగుదేశం ఎంపీ కనకమేడల రవీంద్ర కుమార్ విడివిడిగా ఈ ప్రాజెక్టుపై అడిగిన ప్రశ్నలకు కేంద్ర జలశక్తి శాఖ సహాయ మంత్రి బిశ్వేశ్వర్ తుడు లిఖితపూర్వక సమాధానాలిచ్చారు. ఆ ప్రకారం మార్చి 2024 నాటికి పోలవరం ప్రాజెక్టును, జూన్ 2024 నాటికి డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ పనులు పూర్తిచేయాలన్నది లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. భారీ వరదల కారణంగా నిర్మాణ పనుల్లో నెలకొన్న జాప్యంతో పనులు పూర్తిచేయడానికి నిర్దేశిత లక్ష్యం కంటే మరికొంత అదనపు సమయం పడుతుందని సమాధానంలో పేర్కొన్నారు. ఇకపోతే పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించినప్పటి నుంచి దీనిపై ఖర్చు చేసిన సొమ్మును కేంద్రం తిరిగి చెల్లిస్తోందని తెలిపారు. ప్రాజెక్టులో 'ఇరిగేషన్ కాంపోనెంట్' కింద అయ్యే పూర్తి ఖర్చును కేంద్ర ప్రభుత్వమే భరిస్తుందని వెల్లడించారు. 2013-14 అంచనాల ప్రకారం ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 29,027.95 కోట్లు కాగా 2017-18 సవరించిన అంచనాల ప్రకారం అది రూ. 47,725.74 కోట్లకు చేరుకుందని కేంద్ర మంత్రి బదులిచ్చారు. 2016లో కేంద్ర ఆర్థిక శాఖ ఆమోదం మేరకు 100 శాతం



ఇరిగేషన్ కాంపోనెంట్ నిధులను కేంద్రం తిరిగి చెల్లిస్తుందని అన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు రూ. 15,970.53 కోట్లు ఖర్చు చేసిందని, అందులో ఇప్పటి వరకు రూ. 13,226.04 కోట్లు తిరిగి చెల్లించామని వెల్లడించారు. ఇంకా చెల్లించాల్సిన బకాయిలు రూ. 2,441.86 కోట్లు మాత్రమేనని తెలిపారు. తాజాగా పోలవరం ప్రాజెక్టు అథారిటీ, సెంట్రల్ వాటర్ కమిషన్ సిఫార్సులతో రాష్ట్ర ప్రభుత్వం మరో రూ. 483 కోట్ల ఖర్చుపై బిల్లులు పంపించిందని వెల్లడించారు. 2019 నుంచి ఇప్పటి వరకు పోలవరం ప్రాజెక్టు కోసం కేంద్రం రూ. 6,461.88 కోట్లు విడుదల చేసినట్టు చెప్పారు.

## దేశాన్ని అప్పుల కుప్పగా మార్చేశారు..

# బీజేపీ సర్కారుపై రేవంత్ ధ్వజం

**న్యూఢిల్లీ,** : భారతీయ జనతా పార్టీ దేశాన్ని అప్పుల కుప్పగా మార్చేసిందని మల్కాజిగిరి ఎంపీ (కాంగ్రెస్) రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఎనిమిదేళ్ల మోదీ పాలనలో భారతీయ కరెన్సీ విలువ రికార్డు స్థాయిలో పతనమవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అంశంపై రేవంత్ రెడ్డి సోమవారం లోక్‌సభలో ఓ ప్రశ్న సంధించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ సమాధానమిచ్చే సమయంలో వాగ్వాదం చోటుచేసుకుంది. తెలంగాణ నేతల హిందీ భాషపై నిర్మల సీతారామన్ చేసిన వ్యాఖ్యలను ఆయన సభలోనే ఖండించారు. అనంతరం ఓ ట్వీట్ కూడా చేశారు. అనంతరం ఓ ప్రకటన విడుదల చేసిన రేవంత్ రెడ్డి, డాలర్ తోపోల్చితే రూపాయి పతనాన్ని అరికట్టడానికి కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో తెలపాలని కోరినట్టు వెల్లడించారు. గతంలో రూపాయి విలువ 69కి పడిపోయినప్పుడు గుజరాత్ సీఎంగా ఉన్న మోదీ రూపాయి ఐసీయూలో పడిపోయిందని వ్యాఖ్యానించారని, కానీ ఇప్పుడు రూపాయి విలువ 82ను



దాటిపోయిందని తెలిపారు. గత మూడేళ్లలో మొత్తం స్థూల ఆర్థిక, ఆర్థిక స్థిరత్వాన్ని నిర్ధారిస్తూ ఫారెక్స్ ఇన్‌ఫ్లోలను పెంచడానికి ఆర్‌బీఐ తీసుకున్న చర్యల వివరాలు తెలపాలని కోరినట్టు వెల్లడించారు. ఈ ఏడాది మొత్తం రూపాయి పతనం కొనసాగుతనే ఉందని, 2021 డిసెంబర్ నుంచి రూపాయి విలువ క్షీణించడం మినహా బలపడింది లేదని రేవంత్ తెలిపారు. ఈ ఎనిమిదేళ్లలో ప్రపంచ ప్రధాన కరెన్సీల కంటే భారత్ కరెన్సీ పతనమే ఎక్కువగా ఉందని తెలిపారు. ఈ ఏడాది ఇప్పటి వరకు 11.75 శాతం దేశీయ కరెన్సీ పతనమైందని, ఒకే ఏడాదిలో ఇంతగా క్షీణించడం ఇదే తొలిసారి అని రేవంత్ తెలిపారు. ప్రభుత్వ విధానాలు అటు ప్రత్యక్షంగా, ఇటు పరోక్షంగా రూపాయి విలువను దిగజారుస్తున్నాయని, పాలకులు ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నారని విమర్శించారు. రూపాయి పతనంతో ద్రవ్యోల్బణం పెరుగుతుందని, వస్తు సేవలకు ఎక్కువ డబ్బు ఖర్చు చేయాల్సినపరిస్థితులు ఎదురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విదేశాల నుంచి దిగుమతి చేసే వస్తువులకు ఎక్కువ ధర చెల్లించాల్సి వస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ తీరు భారత ఆర్థిక వ్యవస్థపై ఇన్వెస్టర్ల నమ్మకాన్ని సన్నగిల్లేలా చేసిందన్నారు. స్వాతంత్ర్యం తరువాత నుంచి 2014 వరకు కేంద్రంలో ఉన్న ప్రభుత్వాలు దేశం కోసం చేసినప్పులు రూ. 55,87,149 కోట్లు అయితే 2014 నుంచి ఇప్పటి వరకు ఈ ఎనిమిదేళ్లలో మోదీ ప్రభుత్వం చేసిన అప్పు రూ. 80,00,744 కోట్లు అని రేవంత్ తెలిపారు. 67ఏళ్లలో దేశాన్ని పాలించిన ప్రభుత్వాలన్నీ కలిపి చేసిన అప్పుల కంటే.. కేవలం ఎనిమిదేళ్లలో మోదీ ప్రభుత్వం చేసిన అప్పులే ఎక్కువ అని మండిపడ్డారు. ఓ వైపు రూపాయి విలువ రోజురోజుకు పడిపోతున్నా మోదీ ప్రభుత్వం మాత్రం చోద్యం చూస్తోందని ఎద్దేవా చేశారు. భారత్ మార్కెట్‌పై నమ్మకాలు సన్నగిల్లుతున్నా.. ఇన్వెస్టర్లకు విశ్వాసం కలిగించేందుకు మోదీ సర్కారు ఒక్క విధానపరమైన నిర్ణయం తీసుకోలేదని విమర్శించారు.

# కళ్ల నుంచి నీళ్లు కాదు, నిప్పులు వస్తాయి..

### భయపడేదే లేదన్న ఎమ్మెల్సీ కవిత

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంపై టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నిప్పులు చెరిగారు. తెలంగాణ ఆడపిల్లల కళ్ల నుంచి నీళ్లు రావు, నిప్పులు వస్తాయని తేల్చిచెప్పారు. వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు, ముందుకు వెళ్లాలని, తెలంగాణ ఉద్యమం తరహాలో కొత్త ఉద్యమాన్ని ప్రారంభిద్దామని తెలంగాణ జాగృతి కార్యకర్తలకు కవిత పిలుపునిచ్చారు. తెలంగాణ జాగృతి సంస్థ ఆధ్వర్యంలో ముషీరాబాద్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కవిత ప్రసంగించారు.

**రెస్ట్ తీసుకునేది లేదు.. రిలాక్స్ అయ్యేది లేదు..**

కేంద్రానికి వ్యతిరేకంగా మాట్లాడితే ఏజెన్సీలతో దాడులు చేస్తున్నారు అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ దాకా దాడులు చేస్తున్నారు. వారి దాడులకు భయపడేది లేదు. మన సమయాన్ని వృధా చేస్తున్నారు. మనకు మిగిలిన సమయంలో డబుల్, ట్రిపుల్ పని చేయాలి.. కానీ వెనక్కి తగ్గొద్దు. ప్రజల శక్తి, వారి ప్రేమ ఏంటో తెలిసిన వాళ్లం మనం. ప్రజలను ఒక శక్తిగా మలిచినటువంటి వాళ్లం. ప్రతి చోట మన కార్యక్రమాలను అమలు చేయాలి. రెస్ట్ తీసుకునేది లేదు.. రిలాక్స్ అయ్యేది లేదు. భారతదేశం ఒక మంచి దేశంగా ఉన్నటువంటిది. అట్లాంటిది అనేక ఇండెక్సుల్లో కిందకు పడిపోయింది. ఇటువంటి దుస్థితిని ఈ బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చింది. ఎన్నికలకు ఇంకా ఏడాదిన్నర సమయం ఉంది. ఈ లోపు మన సత్తా చూపిద్దాం అని కవిత పిలుపునిచ్చారు.

మన భాష, పండుగల మీద జరుగుతున్న వివక్షను ఉద్యమంలో భాగంగా ప్రజలకు వివరించాం. ఆనాడు బతుకమ్మ ఎత్తుకోవాలంటే సిగ్గుపడేవారు. ఇప్పుడు బతుకమ్మ పండుగ అంటే సంతోషంగా జరుపుకుంటున్నారు. అనేక మంది యువకులు, కళాకారులు పాల్గొంటున్నారు. స్కూల్ పాఠ్యాంశాల్లో బతుకమ్మ చేరింది. సంస్కృతి, సంప్రదాయాలకు చోటు లభించింది. రాష్ట్రం సాధించిన తర్వాత మన ఆకాంక్షలు నెరవేర్చుకున్నాం అని కవిత తెలిపారు.

**నిరాశ, నిస్పృహల్లో మేధావులు, కవులు, రచయితలు..**

ఇవాళ మళ్లీ ఒక సందర్భం వచ్చింది. యువతీయువకులు ఈ దేశం గురించి ఆలోచించాలి అని కవిత సూచించారు. తెలంగాణ కోసం గొంతెత్తాం. మన హక్కు అడిగాం. మన దేశంలో ఇవాళ ఎలాంటి పరిస్థితి ఉందనే విషయాన్ని తెలుసుకోవాలి. మన హక్కులను కోల్పోతున్నామన్న విషయం తెలియకుండా ఉన్నాం. మేధావులు మాట్లాడటం బంద్ చేసిండ్రు. కవులు గళమెత్తడం మానేసిండ్రు. రచయితలు పుస్తకాలు రాయడం మానేసిండ్రు. అందరూ నిరాశ నిస్పృహల్లో ఉన్నారు. రచయితలు తమకు వచ్చిన అవార్డులను కేంద్రానికి విసిరికొట్టారు అని కవిత గుర్తు చేశారు.

**దేశాన్ని జాగృతం చేయాలి..**



ఇవాళ తెలంగాణ జాగృతి నుంచి ప్రతి రాష్ట్రానికి వెళ్లి దేశ వ్యాప్తంగా అనేక అంశాలపట్ల జాగృతం చేయాలి. ఆ అవసరం కనబడుతుంది అని కవిత పేర్కొన్నారు. ప్రజాస్వామ్య యుతంగా ఎన్నోబోబడిన సర్కార్లను బీజేపీ ప్రభుత్వం కూల్చేస్తుంటే, పెద్ద పెద్ద పత్రికలు ప్రజలను తప్పుదోవ పట్టించే వార్తా కథనాలు రాస్తున్నాయి. ప్రజాస్వామ్యాన్ని కేంద్రం అపహాస్యం చేస్తోంది. తెలంగాణలో చేసిందే దేశంలో చేయాలి. ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడినప్పుడే.. ఆ సిస్టమ్ మనల్ని కాపాడుకుంటుందన్నారు. కేంద్రం తప్పులను దేశ ప్రజలకు వివరించి చెప్పాల్సిన అవసరం ఉంది. బీజేపీ తప్పులను ఎత్తి చూపితే దాడులు చేస్తున్నారు. మీడియాను అడ్డం పెట్టుకుని ప్రతిపక్షాలపై దాడులు చేస్తున్నారు. ప్రజలకు నష్టం కలిగించే విధంగా కేంద్రం వ్యవహరిస్తోందని కవిత మండిపడ్డారు.


**మన చైతన్యాన్ని దేశ వ్యాప్తంగా రగిలించాలి..**

ప్రజాసమూహాన్ని చైతన్య పరచాలంటే భావజాల వ్యాప్తి అవసరం అని కవిత అన్నారు. సమీకరించు, బోధించు, పోరాడు అని అంబేద్కర్ చెప్పారు. ఇదే సిద్ధాంతాన్ని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ ఉద్యమం సందర్భంలో అనేకసార్లు చెప్పారు. ఇవాళ ఆలోచించాల్సిన సమయం, సందర్భం వచ్చింది. దేశ వ్యాప్తంగా జరుగుతున్న అన్యాయాలను ఎదురించాలి. దేశ వ్యాప్తంగా అనేక రంగాల్లో నష్టపోతున్నాం. దళిత విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు బంద్ చేశారు. మన చైతన్యాన్ని దేశ వ్యాప్తంగా రగిలించాలి. ఆ శక్తి, సత్తా తెలంగాణ జాగృతికి ఉంది. దేశ వ్యాప్తంగా మన కార్యాచరణను అమలు చేయాలి. దేశ వ్యాప్తంగా ప్రతి రాష్ట్రంలో ఉన్నటువంటి కవులను, కళాకారులను, రచయితలను, విద్యార్థులను, మహిళలను ఏకం చేస్తాం, రైతులు, కార్మికులతో మాట్లాడుతాం. అన్ని గ్రామాల్లో చర్చలు పెడుతాం. అలాంటి చారిత్రాత్మకం అవసరం ఉంది. తెలంగాణ జాగృతి ఒక ప్రబలమైన శక్తిగా ఉంది. ప్రతి గ్రామంలో కార్యకర్తలు, నాయకులు ఉన్నారు. 18 దేశాల్లో మన కమిటీలు పని చేస్తున్నాయి. ఒక్క పిలుపు ఇస్తే ప్రతి రాష్ట్రంలో మన శాఖ ఏర్పడే శక్తి ఉందని కవిత అన్నారు.

## శ్రీశైలం ఆలయం.. ఇరువైపులా దుకాణా ఖాళీ చేయాలని ఆదేశం

**నంద్యాల:** శ్రీశైలం ఆలయానికి ఇరువైపులా దుకాణాలను ఖాళీ చేయాలని దేవస్థానం అధికారుల ఆదేశాలు జారీ చేశారు. శ్రీశైలం క్షేత్రం అభివృద్ధిలో భాగంగా అధికారుల చర్యలు తీసుకుంటున్నారు. 125 పాత దుకాణాలను ఈనెల 18లోపు లలితాంబిక కాంప్లెక్స్?లోకి దుకాణాలు తరలించుకోవాలని అధికారులు ఆదేశించారు. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల మేరకు ఈనెల 3న 140 దుకాణాలకు దేవస్థానం లక్కీ డీప్ నిర్వహించింది. 101 దుకాణాలను లక్కీ డీప్?లో దుకాణాల యజమానులు దక్కించుకున్నారు. మిగిలిన 39 దుకాణాలకు ఈనెల 22న బహిరంగ వేలం నిర్వహించనున్నారు.

## నెల్లూరులో తుఫాను ప్రభావంపై వెంకయ్య ఆరా



నెల్లూరు: జిల్లాలో తుఫాను పభావంపై మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఆరా తీశారు. కలెక్టర్ చక్రధర్ బాబుతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఎలాంటి ప్రతికూల పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని వెంకయ్యకు కలెక్టర్ వివరించారు. ప్రజలకి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల చర్యలు చేపట్టాల్సిందిగా కలెక్టర్‌కు వెంకయ్యనాయుడు సూచించారు.

## గుజరాత్ ముఖ్యమంత్రిగా భూపేంద్ర పటేల్ ప్రమాణ స్వీకారం



**గాంధీ నగర్ :** భారతీయ జనతా పార్టీ నేత భూపేంద్ర పటేల్ గుజరాత్ 18వ ముఖ్యమంత్రిగా సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ ఆచార్య దేవవ్రత్ ఆయన చేత ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కేంద్ర హోం మంత్రి అమిత్ షా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ , కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. భూపేంద్ర పటేల్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం వరుసగా ఇది రెండోసారి. రాష్ట్ర రాజధాని నగరంలోని నూతన సచివాలయం సముదాయంలో ఉన్న హెలిపాడ్ మైదానంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారిలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ( ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ, మాజీ ఉప ముఖ్యమంత్రి నితిన్ పటేల్, మధ్యప్రదేశ్ సీఎం శివరాజ్ సింగ్ చౌహాన్, కర్ణాటక సీఎం బసవరాజ్ బొమ్మయ్, అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ, ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి, త్రిపుర సీఎం మాణిక్ సాహా, మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే, ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, గుజరాత్ బీజేపీ చీఫ్ సీఆర్ పాటిల్ ఉన్నారు. భూపేంద్ర పటేల్ కుటుంబ సభ్యులు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ముఖ్యమంత్రి పటేల్‌తోపాటు మంత్రులుగా ప్రమాణం చేసినవారిలో కాను దేశాయ్, హృషీకేశ్ పటేల్, రాఘవ్‌జీ పటేల్, బల్వంత్ సింహ్ రాజ్‌పుట్, కున్వర్జీభాయ్ మోహన్‌భాయ్ బవలియా, ములు అయర్ బేరా, కుబేర్ డిండోర్, భాను బబారియా, హర్ష సంఘవి (ఎంఓఎస్ ఇండిపెండెంట్ ఛార్జ్), జగదీశ్ విశ్వకర్మ, రజనీకాంత్ పటేల్ ఉన్నారు.

## కల్వకుంట్ల కుటుంబానికి వాత పెట్టడం ఖాయం



సీఎం కేసీఆర్‌పై పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ట్విట్టర్ వేదికగా విమర్శలు గుప్పించారు.

హైదరాబాద్: సీఎం కేసీఆర్‌పై పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ట్విట్టర్ వేదికగా విమర్శలు గుప్పించారు. అరచేతిలో వైకుంఠం చూపించడంలో కేసీఆర్ ఆరితేరిపోయారని ధ్వజమెత్తారు. ఈ మేరకు ఆయన ఆంధ్రజ్యోతి పేపర్‌లో ప్రచురితమైన 'సమస్యల సావాసాల' ఆర్టికల్‌ను ట్వీట్ చేస్తూ ముఖ్యమంత్రిపై మండిపడ్డారు. "ఒక వాసాల మర్రేమిటి...! మొత్తం తెలంగాణ.. కేసీఆర్ మాయ మాటలతో మోసపోయింది. ఎనిమిదేళ్లుగా కేసీఆర్ మాటలు వినీ వినీ ప్రజలు విసిగిపోయారు. కల్వకుంట్ల కుటుంబానికి కర్రుకాల్చి వాతపెట్టేందుకు సిద్ధంగా ఉన్నారు." అంటూ రేవంత్‌రెడ్డి దుయ్యబట్టారు.

## భారత్, చైనా దళాల మధ్య తవంగ్‌లో ఘర్షణ...

### ఇరు వర్గాలకు గాయాలు...



**న్యూఢిల్లీ :** దుష్ట చైనా తన దుస్తంత్రాన్ని మళ్లీ ప్రయోగించింది. డోక్లాం, గాల్వన్ ప్రాంతాల్లో ఘర్షణల తర్వాత ఇప్పుడు అరుణాచల్ ప్రదేశ్ )లోని తవంగ్ ప్రాంతంలో భారత సైనికులతో ఘర్షణకు దిగింది. ఈ సంఘటన డిసెంబరు 9న జరిగినట్లు ఆలస్యంగా వెలుగు చూసిన సమాచారం ప్రకారం తెలుస్తోంది. ఈ ఘర్షణలో ఇరు దేశాల సైనికులు గాయపడినట్లు సమాచారం. విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా వెల్లడించిన వివరాల ప్రకారం, అరుణాచల్ ప్రదేశ్‌లోని తవంగ్ ప్రాంతంలో డిసెంబరు 9న భారత్-చైనా దళాల మధ్య ఘర్షణ జరిగింది. వాస్తవాధీన రేఖ (%బూాజ%) వెంబడి కొన్ని ప్రాంతాలు తమవంటే తమవని ఇరు దేశాలు చెప్పుకుంటాయి. తమ ప్రాంతం అని ఇరు దేశాలు చెప్పుకునే ఇటువంటి ప్రాంతాల్లో ఇరు దేశాల దళాలు గస్తీ తిరుగుతూ ఉంటాయి. ఈ పరిస్థితి 2006 నుంచి కొనసాగుతోంది. అదేవిధంగా డిసెంబరు 9న వాస్తవాధీన రేఖ వెంబడి తవంగ్ ప్రాంతంలోకి చైనా దళాలు ప్రవేశించాయి. వారిని భారతీయ దళాలు దృఢంగా ఎదిరించాయి. ఈ సందర్భంగా జరిగిన ఘర్షణలో ఇరు దేశాల సైనికులు స్వల్పంగా గాయపడ్డారు. వెనువెంటనే ఇరు వర్గాలు అక్కడి నుంచి వెళ్ళిపోయాయి.

## 'వారాహి'తో వైసీపీ నేతల్లో అలజడి



జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఎన్నికలకు సిద్ధమవుతున్నామని చెప్పగానే వైసీపీ నేతల్లో అలజడి మొదలైందని పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. అనకాపల్లి పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. వైసీపీ (%జూ%) మంత్రులకు పనిలేక, రైతులను ఆదుకోవడం చేతకాక 24 గంటలూ పవన్ వారాహి వాహనం గురించి మాట్లాడుతున్నారని, తమ పార్టీ ఏనాడూ చట్టాన్ని ఉల్లంఘించదని స్పష్టం చేశారు. గతంలో ప్రభుత్వ కార్యాలయాలకు వైసీపీ జెండా రంగులు వేస్తే హైకోర్టు ఆదేశాల మేరకు రూ. 1000 కోట్ల ప్రజాధనం ఖర్చుపెట్టి మళ్లీ రంగులు మార్చాల్సి వచ్చిందన్న విషయాన్ని నాదెండ్ల మనోహర్ గుర్తు చేశారు.

# బీఆర్ఎస్ పార్టీతోనే సబ్బండ వర్గాల అభివృద్ధి

## మైనార్టీ భవన భూమి పూజ చేసిన మంత్రులు

ఉప్పల్,వార్త మిర్రర్,డిసెంబర్12:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రిస్టియన్ మైనారిటీల భవన నిర్మాణం కోసం కోసం ఉప్పల్ బాగాయత్ లో సుమారు 70 కోట్ల రూపాయల విలువ చేసే రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించింది.రెండు ఎకరాల స్థలంతో పాటు పది కోట్ల రూపాయల మూలధనాన్ని మంజూరు చేసింది.సోమవారం మంత్రి కొప్పుల ఈశ్వర్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. బీఆర్ఎస్ పార్టీతోనే సబ్బండ వర్గాలు అభివృద్ధి చెందుతాయని,అభివృద్ధికి నిదర్శనం తెలంగాణ రాష్ట్రమని,ముఖ్యమంత్రి కెసిఆర్ తోని సాధ్యమని మంత్రులు కొప్పుల ఈశ్వర్,మహమూద్ అలీ,తలసాని శ్రీనివాస్ యాదవ్,చామకూర మల్లారెడ్డి అన్నారు.ఉప్పల్ బాగాయత్ లో క్రిస్టియన్ మైనారిటీ భవనాన్ని రెండు ఎకరాల్లో నిర్మించుకోవడానికి భూమిని కేటాయించడం ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి,ఎమ్మెల్సీ రాజేశ్వర్ రావు,స్టీఫెన్ సన్ ,చైర్మన్ లు దామోదర్ గుప్తా,రాజీవ్ సాగర, నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్,ఉప్పల్ నియోజకవర్గ కార్పొరేటర్లు స్వర్ణ రాజ్,బొంతు శ్రీదేవి యాదవ్,పన్నల దేవేందర్ రెడ్డి, బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్,తెలంగాణ మైనార్టీ క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ కాంతి వెస్లీ,క్రైస్తవ మత పెద్దలు,బిషప్పు,పాస్టర్లు, క్రైస్తవ సోదర సోదరీమణులు,బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మార్కెట్ యార్డులో వరి ధాన్యంపై పందుల బీజేత్సవం రైతులకు దెబ్బ మీద దెబ్బ



వార్త మిర్రర్ పెబ్బేర్:

పెబ్బేరు మార్కెట్ యార్డ్ లో వరి ధాన్యం రాసులపై పందులు బీజోత్సవం సృష్టించాయి. గత మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు రైతులు మార్కెట్ యార్డ్ లో వరి ధాన్యాన్ని అమ్మడానికి తీసుకురాగా వర్షం ప్రభావాలనా రైతులు వరి ధాన్యం రాసులపై కవర్లు, సంచులు వేసి ఉంచగా ఆదివారం రాత్రి వర్షంతో పాటు పందులు వరి ధాన్యం రాసులను ధ్వంసం చేశాయి, వరి ధాన్యం మొత్తం చెల్లాచెదురు చేశాయి, మార్కెట్ యార్డ్ పందులతో ఉండటం వలన రాత్రివేళలో మార్కెట్లోని వరి ధాన్యాన్ని ధ్వంసం చేసినట్టు రైతులు తెలిపారు, వర్షం కారణంగా నష్టాల పాలవుతున్న రైతులు దానికి తోడు పందులు వరి ధాన్యం మొత్తాన్ని చెల్లాచెదురు చేసి అధిక నష్టాన్ని సృష్టించాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్ యార్డ్ కమిటీ మరియు అధికారులు నష్ట పరిహారాన్ని చెల్లించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు. పెబ్బేరులో పందుల విహారం ఎక్కువగా ఉండటం వలన వాటి వలన రైతులే కాకుండా పట్టణంలోన అనేక సమస్యలు వస్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తంచేశారు. అధికారులు స్పందించి పందులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



## దొడ్డి కొమరయ్య విగ్రహావిష్కరణ లో పాల్గొన్న



### టి పి సి సి జనరల్ సెక్రెటరీ బిర్ల అయిలయ్య

యాదాద్రి వార్త మిర్రర్

కురుమ కులస్తులు ఐక్యమత్యం అయితే అన్ని రాజకీయ పార్టీలు అవకాశాలు ఇస్తాయని అన్నారు మనం రాజకీయంగా ఎదగాలంటే మనం ఐక్యమత్యంతో ఉండాలని మన హక్కులు మనమే సాధించుకోవాలని అన్నారు వచ్చే ఎన్నికల్లో కురుమల సత్తా ఏందో చూపెట్టాలని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం నుంచి కురుమలకు రావాల్సిన నగదు బదిలీని ప్రభుత్వం తక్షణమే ప్రకటించాలని అన్నారు..


## పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 12



రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధి మంగళ పల్లి గ్రామములో అనారోగ్యముతో నిన్న రాత్రి సొడమోని నర్సింహ వయస్సు 40 ,గుండె నొప్పితో హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చనిపోయాడు ఆ విషయం అనుచరుల ద్వారా తెలుసుకున్న ఆమనగల్ మండల వైస్ ఎంపీపీ జక్కు అనంత రెడ్డి వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్స్ రామకృష్ణ, అలివెలు, తెరాస నాయకులు తానయ్య, వెంకటేశ్, శివ,శ్రీకాంత్,జంగయ్య, మల్లయ్య, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు..

## సీఎం సహాయనిధి పేదల కు వరం.



### తాజ్పూర్ సర్పంచ్ బొమ్మరపు సురేష్

యాదాద్రి వార్త మిర్రర్

భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామంలో శాసనమండలి సభ్యులు ఎలిమినేటి కృష్ణారెడ్డి సహకారంతో తాజ్పూర్ గ్రామానికి చెందిన బిట్కూరి లక్ష్మయ్య కు 21000/వేలు సీఎం రిలీఫ్ ఫండ్ ను తాజ్పూర్ సర్పంచ్ బొమ్మరపు సురేష్ ఆధ్వర్యంలో తాజ్పూర్ బిఆర్ఎస్ అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్ అందజేశారు ఈ కార్యక్రమంలో తాజ్పూర్ గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యుడు గంజి సందీప్ నాయకులు పండుగ కిరణ్ ర్యాకల నరసింహ తదితరులు పాల్గొన్నారు..

# ధ్వజస్తంభం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్

తలకొండపల్లి వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 12

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం లింగరావుపల్లి గ్రామంలో గత మూడు రోజుల నుంచి హనుమాన్ గుడి ధ్వజస్తంభ స్థాపన కార్యక్రమంలో భాగంగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని హనుమాన్ దేవాలయంలో ధ్వజస్తంభ స్థాపన కార్యక్రమంలో దేవాలయ%శీ%లో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు తీసుకోవడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో మాజీ కార్మిక శాఖ మంత్రి చిత్తరంజన్ దాస్. సింగిల్ విండో చైర్మన్ జి కేశవరెడ్డి. గ్రామ సర్పంచ్ ఎల్లమ్మ తిరుపతయ్య ఉప సర్పంచ్ మణికంఠ ఎంపీటీసీ సభ్యులు జోగు రమేష్ సింగిల్ విండో డైరెక్టర్ దేవుల నాయక్ సర్పంచ్ లక్ష్మణ్ నాయక్ వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు సింగిల్ విండో డైరెక్టర్లు గ్రామ పెద్దలు యువకులు కార్యకర్తలు వెంకటేష్ అన్న మిత్రమండలి సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది.



## వేద ఇండియన్ పెట్రోల్ బంక్ ను ప్రారంభించిన విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి. ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



తలకొండపల్లి వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 12

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండల కేంద్రంలో వేద ఇండియన్ పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విద్యాశాఖ మంత్రి వర్యులు సబితా ఇంద్రారెడ్డి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి. అమంగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్.తలకొండపల్లి ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ దశరథ్ నాయక్ తలకొండపల్లి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కుమ్మరి శంకర్ కందుకూరు మండల జడ్పిటిసి బొక్క జంగారెడ్డి మండల నాయకులు సర్పంచులు ఎంపిటిసిలు టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు వివిధ మండల నాయకులు గ్రామాల ప్రజా ప్రతినిధులు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీలో చేరిన బడంగ్ పేట యువతకు స్వాగతం పలికిన.... శ్రీరాములు యాదవ్.



**-లిక్కర్ మైనింగ్ మాఫియాకు జైలు తప్పదు**
**-కోట్ల విలువైన 10 ఫోన్లు ఎందుకు ధ్వంసం చేశారు.**
**-ప్రధాని మోడీని విమర్శిస్తే వచ్చే ఎన్నికల్లో డిపాజిట్లు దక్కవు**
**-కార్పొరేషన్ కేంద్రనిధులు కాకుండా రాష్ట్ర నిధుల ఎన్ని తెచ్చారో సబితమ్మ చెప్పాలి.**

రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్..

ఈ రోజు మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట కార్పొరేషన్ లో పెద్దఎత్తున బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా అందెల శ్రీరాములు మాట్లాడుతూ లిక్కర్ స్కామ్ లో సీఎం కేసీఆర్ కూతురు ఎమ్మెల్సీ కవితను సీబీఐ చట్టప్రకారమే విచారణ చేస్తుందని మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. బడంగ్ పేట కార్పొరేషన్ లోని యువకులు బీజేవైఎం అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పెద్దఎత్తున బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన యువకులకు కాషాయం కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా అందెల శ్రీరాములు మాట్లాడుతూ.స్వతంత్ర దర్యాప్తు సంస్థలపైనా నీచమైన ఆరోపణలు చేయటం బీఆర్ఎస్ నేతలకే చెల్లిందన్నారు. సహజ వనరులను కొల్లగొట్టిన దోచుకున్న గాలి మైనింగ్ కేసులో మంత్రి సబితమ్మ ఏదో ఒకరోజు జైలుకెళ్లక తప్పదని జోస్యం చెప్పారు. అవినీతి మరక లేకుండా కేంద్రప్రభుత్వాన్ని నడుపుతున్న నరేంద్రమోడీ పై కారు కూతలు కూస్తే వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ కాంగ్రెస్ కు డిపాజిట్లు కూడా దక్కవని హెచ్చరించారు అందెల శ్రీరాములు యాదవ్ బడంగ్ పేట కార్పొరేషన్ నిధులను అభివృద్ధి పేరుతో దారి మళ్లిస్తూ స్థానిక సమస్యలు తీర్చటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్లు డ్రైనేజీ వ్యవస్థలు అస్తవ్యస్థంగా ఉన్నా మంత్రి సబితమ్మకు పట్టింపు లేదన్నారు. భవిష్యత్ బీజేపీదే కావటంతో పెద్దఎత్తున కాషాయదళంలో చేరేందుకు యువత ముందుకొస్తున్నారని శ్రీరాములు చెప్పారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి కార్పొరేటర్ గౌర రమాదేవి శ్రీనివాస్ అనితా ప్రభాకర్ నవారు శ్రీనివాస్ రెడ్డి జీఎస్ జోరాల ప్రభాకర్ స్వీకృత్ రెడ్డి, శివ క్యారగారి అరవింద్ పులిందర్ రెడ్డి సహా బీజేపీ బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ తోనే దేశ పురోగతి

### జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు సికీలమెట్ల శ్రీహరి

యాదాద్రి వార్త మిర్రర్



తెలంగాణ ప్రగతి దేశానికి రోల్ మోడల్ గా కేసీఆర్ నాయకత్వమే దేశానికి శ్రీరామ రక్ష అని అన్నారు ముఖ్యమంత్రి కేసీఆర్ జన రంజక పాలన సంక్షేమ పథకాలు దేశవ్యాప్తంగా అమలు కావాలని దేశ ప్రజలు కోరుకుంటున్నారని బిఆర్ఎస్ తోనే దేశ పురోగతి అని అన్నారు రాష్ట్ర సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై అనేకమంది బిఆర్ఎస్ లో చేరుతున్నారని అన్నారు సికీలా మెట్ల శ్రీహరి..

## బిఆర్ఎస్ తోనైనా ఉద్యమకారులను గుర్తించండి

### తెలంగాణ ఉద్యమ నాయకులు మంకాల సుధాకర్

ఎల్బీనగర్ వార్త మిర్రర్



**సీఎం కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీలో ఉద్యమకారులను గుర్తించాలని అన్నారు మంకాల సుధాకర్ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యేవరకు పార్టీలో ఉంటూ అనేక ఉద్యమాలు చేసిన ఉద్యమకారులకు సరైన గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు అహర్నిశలు పార్టీ కోసం రాష్ట్రం కోసం సైనికుల పనిచేసిన వారిని గుర్తించి సముచిత స్థానం కల్పించాలని కోరారు తెలంగాణ ఉద్యమ నేత మంకాల సుధాకర్**

## అయ్యప్ప స్వామి మహా పడిపూజ లో మంత్రి..సబితా ఇంద్రారెడ్డీ

రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్..

ఈరోజు రంగారెడ్డి జిల్లా

మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం టంకరి రాంరెడ్డి గార్డెన్ లో నిర్వహించిన శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం శ్రీ వీరబ్రహ్మ సాయి శంకర్ గుప్తా 18 వా మెట్టు మహా పడిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు స్వామివారికి ప్రత్యేకంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు అయ్యప్ప మాల ధరించిన అయ్యప్ప స్వాములు కఠినమైన దీక్షను అయ్యప్ప స్వామి కరుణించి వారందరికీ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని అయ్యప్ప స్వామిని మనస్ఫూర్తిగా వేడుకున్న మంత్రి ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాదేశిక సభ్యుడు బొక్క జంగారెడ్డి మరియు టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మంగళవారం 13 డిసెంబర్ 2022
వార్తా మిర్రర్

# విద్యాశాఖ మంత్రికి పలు సమస్యలపై లేక

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జుల మహేష్**
**తలకొండపల్లి వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 12**



రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలంలో తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జుల మహేష్. విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కలిసి తలకొండపల్లిలోని పలు సమస్యలు ఈ సమస్యలు తీర్చాలంటూ వినతి పత్రం అందజేశారు

తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు సబితా ఇంద్రా రెడ్డి కి నమస్కరించి తెలియజేయునది విషయం ప్రభుత్వ జూనియర్ కళాశాల కొరకై మరియు ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు లేకపోవడం

గత కొన్ని సంవత్సరాలుగా విద్యార్థులంతా అహర్నిశలు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకై చేస్తున్న పోరాటంలో ఫలితం శూన్యం కావున రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ప్రధాన పీఠవేసిందన్న విషయంలో అర్థం లేకుండా పోయింది

కల్వకుర్తి నియోజకవర్గంలో తలకొండపల్లి మండలం ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదు అన్న విషయం స్పష్టం తలకొండపల్లి మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాల లేక చాలామంది మహిళా విద్యార్థినిలు ఉన్నత చదువులకు బయటకు పోయి చదువుకోలేక ఆర్థిక వెనుకబాటుతో కుట్టుమిషన్లు ఇతర పనులు నేర్పించి పెళ్లిళ్లు చేస్తున్నారు ఈ పోటీ ప్రపంచంలో ధనికులు విద్యలో పోటీ పడితే పేదలు విద్య లేక కూలీలుగా మారుతున్న విషయం ఒక మహిళా మంత్రిగా మీరు గమనించాల్సిందిగా

మీరు విద్యా శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి నాలుగు సంవత్సరాలు అవుతున్న ఎన్నో వినతి పత్రాలు ఇస్తున్నాం ఎన్నో నిరసన కార్యక్రమాలు చేస్తున్నాం అయినా మీరు దీనిపైన ఒక నిర్ణయానికి రాకపోవడం

ఈ మండలాన్ని ఇంకా అమావాస్య చీకట్లోకి నెట్టుతున్నట్లే కావున మీరు మళ్ళీ తలకొండపల్లి మండలానికి వచ్చే సమయానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని లేని పక్షాన ఎన్నినిర్బంధాలచిన చివరకు ప్రాణ త్యాగాలు చేసిన ప్రభుత్వ జూనియర్ కళాశాల సాధించుకునే దిశగా మేము పోరాటం తీసుకుంటామని అవసరమైతే మీపై ఎటువంటి ఉద్యమానికైనా సిద్ధపడతామని హెచ్చరిస్తూ తక్షణమే ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకు చొరవచూపి ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తరకొండపల్లి నాయకులు ఉన్నారు..

## ఎస్ పి గ్రాఫిక్స్ ఫ్లెక్సీ ప్రింటింగ్ షాప్ ప్రారంభించిన



**రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బిర్ల అయిలయ్య**
**యాదాద్రి వార్త మిర్రర్**

భువనగిరి పట్టణంలో సుదగాని అజయ్ కుమార్ గౌడ్ ఎస్ పి గ్రాఫిక్స్ ఫ్లెక్సీ షాప్ ను ప్రారంభించిన ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బిర్ల అయిలయ్య ఈ కార్యక్రమంలో భువనగిరి ప్రజా ప్రతినిధులు ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## చండూర్ మున్సిపాలిటీ కేంద్రం లో నూతన రేషన్ షాప్

**ముఖ్య అతిధులుగా మునుగోడు శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చండూర్ మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న ......**
**చండూరు వార్త మిర్రర్....**





చండూరు మున్సిపాలిటీలో నూతన రేషన్ షాపు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా మునుగోడు శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు ఎమ్మెల్యే తో పాటు చండూరు మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న కూడా ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు

మరియు కౌన్సిలర్లు కోడి వెంకన్న , చిలుకూరి రాధిక శ్రీనివాస్ , మంచుకొండ కీర్తి సంజయ్ , తెరాస టౌన్ అధ్యక్షులు భూతరాజు దశరథ , మరియు నాయకులు తెలుకుంట్ల జానయ్య , %ఎం% హైమద్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ భవన నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



**కడ్తాల్ వార్తా మిర్రర్ న్యూస్ డిసెంబర్ 12**

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండల పోలీసు స్టేషన్ భవన నిర్మాణ పనులను పరిశిలించి వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లకు చెప్పిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## మాజీ ఎంపీటీసీ షబ్బీర్ తల్లిని పరామర్శించిన పాల్వాయి స్రవంతి..

**సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్**



మండలంలోని సర్వేల్ గ్రామం మాజీ యం.పి.టి.సి.షబ్బీర్ తల్లి గత కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో భాదపడుతున్నారు వారిని ఏఐసీసీ సభ్యురాలు మునుగోడు నియోజకవర్గ ఇంచార్జి పాల్వాయి స్రవంతి సర్వేల్ గ్రామానికి విచ్చేసి వారిని పరామర్శించారు ఆరోగ్య పరిస్థితిల గురించి అడిగి తెలుసుకుని మనో ధైర్యాన్ని ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మునగాల రమణరెడ్డి,గుత్తా రవిందర్ రెడ్డి,అక్బర్,జక్కిడి చంద్ర రెడ్డి,మైలరం రాములు,అందె నరేష్ యాదవ్,బైకనినరేందర్ యాదవ్,సర్వేలు మాజీసర్పంచ్ మానుపాటి సత్తీష్,చింతల లింగస్వామి,చెక్క కిరణ్మహేష్,మినుగుగోపాల్,లచ్చు తదితరులు పాల్గొన్నారు

## విద్యాశాఖ మంత్రి కి. ఎమ్మెల్యే కి బాంబుల ఫ్యాక్టరీ మూసి వేయాలని వినతిపత్రం అందజేత



**కడ్తాల్ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు కంబాల పల్లి పరమేష్**
**కర్తాల్ వార్తా మిర్రర్ న్యూస్ డిసెంబర్ 12**

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కంబాల పరమేష్ ఆధ్వర్యంలో మంత్రి ఎమ్మెల్యే కి వినతి పత్రం అందజేశారు అనుమాస్ పల్లి సమీపంలో ఉన్న బాంబుల ఫ్యాక్ట్రీ నుంచి వచ్చే శబ్దాలవల్ల ఇండ్లు కులిపోతున్నాయి వృద్దులు చిన్న పిల్లలు అనారోగ్యం పాలవుతున్నారు వన్య ప్రాణులు చనిపోతున్నాయి కావున ఆ బాంబుల ఫ్యాక్ట్రీని మూసివేయాలని మంత్రి సబితా ఇంద్రారెడ్డి కి. ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కి కడ్తాల్ మండల కేంద్రములో వినతి పత్రం అందజేశారు , జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్, డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేష్.ఉప సర్పంచ్ కడారి రామ కృష్ణ ,ఎంపీటీసీలు లచ్చిరామ్ నాయక్ ,గోపాల్, వీరన్న, మహేష్, సేవ్య నాయక్ ,ముత్తీ కృష్ణ , లక్పతి ,ఈకార్యక్రమంలో కడ్తాల్ మండల సర్పంచులు ఎంపీటీసీ లు వార్డు సభ్యులు మండల ప్రజలు పాల్గొన్నారు..

## కురుమ యువ సైన్యంతో బైక్ ర్యాలీలో పాల్గొన్న



**టిపిసిసి ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య**
**యాదాద్రి వార్త మిర్రర్**

దొడ్డి కొమరయ్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని కురుమ సంఘం నాయకులు కురుమ యువజన సంఘం నాయకులతో బైక్ ర్యాలీలో పాల్గొన్న తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కురుమ సంఘం నాయకులు యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి మహా పడిపూజ లో మంత్రి..సబితా ఇంద్రారెడ్డీ

**రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్..**



ఈరోజు రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం టంకరి రాంరెడ్డి గార్డెన్ లో నిర్వహించిన శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం శ్రీ వీరబ్రహ్మ సాయి శంకర్ గుప్తా 18 వా మెట్టు మహా పడిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు స్వామివారికి ప్రత్యేకంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు అయ్యప్ప మాల ధరించిన అయ్యప్ప స్వాములు కఠినమైన దీక్షను అయ్యప్ప స్వామి కరుణించి వారందరికీ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని అయ్యప్ప స్వామిని మనస్ఫూర్తిగా వేడుకున్న మంత్రి ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాదేశిక సభ్యుడు బొక్క జంగారెడ్డి మరియు టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన...రామ్మోహన్ గౌడ్

**రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్... ఈరోజు**



బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీ సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు నూతనంగా ఎన్నికైన సందర్భంగా ఈరోజు ఉదయం ఎల్బీనగర్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ముద్దగౌని రామ్మోహన్ గౌడ్

మరియు బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్ లను బి ఎన్ రెడ్డి నగర్ లోని వారి నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రామ్మోహన్ గౌడ్ నూతన కార్యవర్గ సభ్యులకు శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో

నూతన కార్యవర్గం గౌరవ అధ్యక్షులు గా నరసింహ రామాచారి వర్కింగ్ ప్రెసిడెంట్ పి చంద వెంకటేష్ ఉపాధ్యక్షులు జంగయ్య గౌడ్ శంకర్ నాయక్ ప్రధాన కార్యదర్శి లక్ష్మాచారి ట్రెజరర్ డి.శ్రీను సహాయ కార్యదర్శులు రాజు పురుషోత్తం గౌరవ సలహాదారులు బిక్షమయ్య గౌడ్ శేఖరా చారి స్వామి జంగయ్య కార్యదర్శులు-రమేష్ మహేష్ కార్యవర్గ సభ్యులు యాదయ్య గౌడ్ రజితా పి.కృష్ణ మూర్తి పి.రవి రాజు శ్రీనివాస్ యాదవ్ లోకేష సతీష్ నరేష్ వెంకటేష్ నరసింహ ఆంజనేయులు బాబు రవి కే.బిక్షమయ్య రమేష్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు..

## యువతకు వెంటనే నిరుద్యోగ భృతి



**విడుదల చేయాలని..అందెల**

రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్.

ఈరోజు మహేశ్వరం నియోజకవర్గంలో ఉద్యోగాల కోసం పోటీ పడుతున్న యువతకు వెంటనే రూ. 3100/- నిరుద్యోగ భృతి 4 ఏళ్లది ఒకేసారి విడుదల చేయాలని డిమాండ్ చేశారు మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్. లేకపోతే స్థానిక ఎమ్మెల్యే మంత్రులను నిలదీయాలని పిలుపునిచ్చారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో పోలీస్ ఉద్యోగాల కోసం ప్రిపేర్ (ఫిజికల్ ట్రైనింగ్) అవుతున్న ఉద్యోగార్థుల కోసం జాగింగ్ ట్రాక్స్ (టీషర్ట్స్%ఢ% పాయింట్) అందించారు శ్రీరాములు యాదవ్.ఉచిత పౌష్టికాహారం మరియు స్పోర్ట్స్ కిట్ నిరుద్యోగ యువతకు అందించారుఇవాళ సామ యాదిరెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఆర్మీ ఉద్యోగి పి. తిరుపతిరెడ్డి నర్సింహా యాదవ్ విక్కి సాగర్ చిల్లంపల్లి రాజశేఖర్ రమేష్ ముదిరాజ్ శూల ప్రభాకర్, రావుల శ్రీకాంత్ గడ్డం జగన్ తిరుపతి రెడ్డి కాశీరామ్ జగన్ ముదిరాజ్ రాజేష్ రెడ్డి రవికాంత్ రాజోత్తం రాజేష్ రెడ్డి సహా బీజేపీ బీజేవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు..




## బీర్ల అయిలయ్య ను సన్మానించిన ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



**యాదాద్రి వార్త మిర్రర్**

ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల అయిలయ్య ని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమించింది ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య ని నియోజకవర్గంలోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు,మండల పార్టీ అధ్యక్షులు ,నాయకులు, కార్యకర్తలు,సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు,ప్రజలకు అండగా ఉండి, పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలు విజయవంతం చేసినందుకు,అధిష్టానం గుర్తించి బీర్ల అయిలయ్య ని ప్రధాన కార్యదర్శి గా నియమిచడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.



## పేద విద్యార్థులకు వరంగా మారిన కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ మరో ఇద్దరికి బాసటగా నిలిచింది



యాదాద్రి వార్త మిర్రర్

మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన వలస కూలీ బిడ్డలు సబావత్ మహేశ్వరి, సబావత్ పార్వతి మెడికల్ సీట్లు సాధించారు. ఎంబీబీఎస్? చదవడానికి ఏడాదికి రూ.1.70 లక్షలు అవసరం అవుతున్నాయి. ఇందులో రూ.లక్ష హాస్టల్?లో ఉండేందుకు, రూ.30 వేలు లైబ్రరీ ఫీజ్, రూ.50 వేలు అకడమిక్? పుస్తకాల కొనుగోలుకు అవసరం. ఇలా ఐదేళ్లలో రూ.8.50 లక్షలు అవసరం కానున్నాయి

ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నట్టు తెలిసి చెరో రూ.50వేలు ఆర్థిక సాయం అందించాం. వారి చదువు పూర్తయ్యే వరకు మాదే బాధ్యత. ప్రతిభ గల విద్యార్థులు విద్యకు దూరం కాకూకడు కోమటిరెడ్డి కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ చైర్మన్,భువనగిరి ఎంపీ కోమటిరెడ్డివెంకటరెడ్డి ఎవరు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నా ప్రతీక్ ఫౌండేషన్ అండగా ఉంటుంది. ఇప్పటివరకు ఎంతోమంది ఇంజనీర్లు, డాక్టర్లు అయ్యేందుకు సాయం చేశాం. మున్ముందు కూడా కొనసాగిస్తాం.

# 1990-1991 ఎల్బీనగర్ జెడ్పిహెచ్ఎస్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**సమ్మేళనంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు**
**ఆనాటి జ్ఞాపకాలతో ఆహ్లాదంగా సాగిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం**
**ఉపాధ్యాయులను సన్మానించి, జ్ఞాపికలను బహుకరించిన పూర్వ విద్యార్థులు**



ఎల్బీనగర్, వార్త మిర్రర్

ఎల్ బీ నగర్ జెడ్ పి హెచ్ ఎస్ ప్రభుత్వ పాఠశాల లో 1990–1991 వ సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా అప్పటి ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి కర్మెలమ్మ , ఉపాధ్యాయురాలు శ్రీమతి విజయలక్ష్మి , ఉపాధ్యాయులు సూర్య నారాయణ , వేంకటేశ్ చారి, సత్తయ్య , మల్లయ్య యాదవ్ హాజరయ్యారు . పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆర్గనైజర్లుగా అప్పటి విద్యార్థులు దయాకర్, చంద్రశేఖర్, వెంకట్ రెడ్డి, ఖాజాకుత్బుదీన్,జానిమియ్యా, గుంటిరవి, బాలసుబ్రహ్మణ్యం, అనిల్ యాదవ్ (మీర్ పేట్ కార్పొరేటర్) లు వ్యవహరించారు. ఈకార్యక్రమానికి పూర్వ విద్యార్థులు సుమారు 60మంది హాజరయ్యారు. జీవితంలో ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా , పూర్వ విద్యార్థుల సమ్మేళనం కోసం సుదూరం ప్రాంతాల నుంచి.విద్యార్థినిలు( మహిళలు) సైతం హాజరు కావడం విశేషం. పూర్వ విద్యార్థులంతా తమకు విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులను సాదరంగ ఆహ్వానించి వారిని శాలువాతో సన్మాన సత్కారాలతోపాటు జ్ఞాపికను, మెమొంటోలు అందజేశారు.. అంతరం పూర్వ విద్యార్థులకు నిర్వాహకులు విందు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తమ వద్ద చదువును అభ్యసించిన విద్యార్థులు ఎంతో ఎత్తుకు ఎదిగినా మాపట్ల ఈవిధంగా గౌరవించడం చాలా గర్వంగా ఉందని చెప్పారు..పూర్వ విద్యార్థులంతా ఒక చోట కవడం అప్పటి జ్ఞాపాకాలను గుర్తు చేసుకుని చాలా ఆహ్లాదకరమైన వాతావరణంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం కొనసాగింది. ఈసందర్భంగా పూర్వ విద్యార్థులంత కలిసి ప్రస్తుత పాఠశాలకు తమవంతు సహకారంగా రూ/- 20, 000/- విలువగల మైక్ సెట్ ను అందజేసి పాఠశాల పట్ల తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. పాఠశాలకు భవిష్యత్తులో కూడా తమ వంతు సహాయ సహకారాలను అందజేస్తామని తెలిపారు.

## రామకృష్ణ హాస్పిటల్ లో రోగులను పరామర్శించిన: ఎమ్మెల్యేలు సీతక్క, ఈటల రాజేందర్





పరకాల : వార్త మిర్రర్

హనుమకొండ జిల్లా కాకాజీ కాలనీలోని రామకృష్ణ హాస్పిటల్ లో డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ. ములుగు నియోజకవర్గ మేడారం కు చెందిన ప్రసాద్ ముఖపక్షవాతము ,మెడ నొప్పి, నడుము నొప్పి అనారోగ్యంతో రామకృష్ణ హాస్పిటల్లో చికిత్స తీసుకుంటున్న తరుణంలో ములుగు ఎమ్మెల్యే సీతక్క పరామర్శించడం జరిగింది. హుజరాబాద్ నియోజకవర్గం కమలపురానికి చెందిన పోచయ్య పక్షవాతంతో బాధపడుతూ చికిత్స తీసుకుంటుండగా వారిని ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ పరామర్శించారు. ఇద్దరు ముఖ్య నేతలు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ , వైద్య బృందం పేదవారికి చేస్తున్న మెరుగైన వైద్యం రోగికి కావలసిన అన్ని సౌకర్యాలు అందిస్తున్నందుకు అభినందించారు. పేద ప్రజల పక్షాన నిలబడే ఇద్దరు ముఖ్య నేతలు హాస్పిటల్ కు వచ్చి రోగులను పరామర్శించినందుకు డాక్టర్ రామకృష్ణ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. వారితోపాటు పెరుమాండ్ల బిక్షపతి ప్రత్యూష మాజీ ఎంపీపీ మాట్ల రమేష్ తదితరులు పరామర్శించారు.

## మల్ రెడ్డి రంగారెడ్డిని సత్కరించిన సామిడి గోపాల్ రెడ్డి



బాలాపూర్, వార్తా మిర్రర్

టిపిసిసి ఉపాధ్యక్షులుగా మాజీ శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ని నియమించడంతో పాత మలక్ పేట నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు సామిడి గోపాల్ రెడ్డి

అన్నారు. టిపిసిసి ఉపాధ్యక్షుడిగా నియమితులైన మల్ రెడ్డి రంగారెడ్డిని ఆయన

నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సామిడి గోపాల్ రెడ్డి సత్కరించారు. ఈ సందర్భంగా సామిడి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఎల్బీనగర్, మహేశ్వరం, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం సాధించడం ఖాయం అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ కమిటీ సీనియర్ నాయకులు వెదిరే యోగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు..

## వేద ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభోత్సవలో పాల్గొన్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి


**జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్. ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత**



తలకొండపల్లి వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 12

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన వేద ఫీలింగ్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నా మహబూబ్ నగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి స్థానిక జెడ్పిటిసి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మరియు జడ్పిటిసి మాట్లాడుతూ మండల కేంద్రంలో నూతన వేద ఫీలింగ్ స్టేషన్ ఏర్పాటు చేసిన యువతకు ఉపాధి కల్పించిన యజమానియానికి శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించడం జరిగింది తలకొండపల్లి మండల పరిషత్ అధ్యక్షురాలు తిరుమని నిర్మల శ్రీశైలం గౌడ్ గ్రామ సర్పంచ్ లలిత జోతయ్య వెంకటాపూర్ సర్పంచ్లు పాయ్యావుల రమేష్ యాదవ్. లక్ష్మణ్ నాయక్, జూలపల్లి ఎంపిటిసి జ్యోతి రెడ్డి సునీత సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు, ఉప సర్పంచ్ లు అజీజ్, మోహన్ రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్లు కటికల శేఖర్ యదవ్, దేవుల నాయక్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు విటల్ నాయకులు దేవిడ్, బోజ్జం మల్లేష్ యాదవ్, దశరథం కొర్ర కృష్ణ. తదితరులు పాల్గొన్నారు

## చలమల్ల కృష్ణారెడ్డిని ఘనంగా సన్మానించిన చలమల్ల నియోజవర్గ కన్వీనర్ సురిగి నరసింహ గౌడ్



మునుగోడు. వార్త మిర్రర్ :

ఈరోజు హైదరాబాదులో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్నికైన సందర్భంగా చలమల్ల కృష్ణారెడ్డిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారుచలమల్ల యువసేన సురికి నరసింహ గౌడ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చలమల్ల కృష్ణారెడ్డి వల్లనే తిరిగి పూర్వ వైభవం పుంజుకుంటుందని .మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కంచుకోట అని అన్నారు. చలమల్ల రాకతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులలో నూతన ఉత్సాహం కనబడుతుందని తెలిపారు. రేపు జరిగే సార్వత్రిక ఎన్నికల్లో చలమల్ల నాయకత్వంలో మునుగోడు గడ్డపై కాంగ్రెస్ జెండా భారీ మెజార్టీతోఎగరడం ఖాయమని అన్నారు. అనునిత్యంప్రజల సమస్యల కోసం కొట్లాడుతూ ప్రజలకు ఏ ఆపదన్న నేనున్నా అంటూ నిరంతరం ప్రజల శ్రేయస్సుకు పాటుపడే బడుగు బలహీన వర్గాల నాయకుడుచలమల్ల కృష్ణారెడ్డిని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎన్నుకోవడం హర్షించదగ్గ విషయమని తెలిపారు.తామంతా చలమల్ల నాయకత్వంలో కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్

# నాలుగొవ రోజు ప్రజా గోస బిజెపి భరోసా బైక్ ర్యాలీ

నల్లగొండ జిల్లా వార్త మిర్రర్...

నల్లగొండ జిల్లా కనగల్ మండలం లో ఈరోజు నాలుగవ రోజు ప్రజా గోస బిజెపి భరోసా నిర్వహించారు ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగొని శ్రీనివాస్ గౌడ్ పాల్గొని కనగల్ మండల కేంద్రంలో బిజెపి పార్టీ జెండాను ఆవిష్కరించి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తెలంగాణ రాష్ట్రానికి దళితుడిని ముఖ్య మంత్రి చేస్తా ఆని చెప్పాడ .అ రోజు నుండి నేటి వరకు అనేకమైన జూట మాటలతో తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నాడు అని శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు.

కెసిఆర్ మాట మాట్లాడితే రైతు బందు ఇస్తున్న అని చెప్పి మిగతావన్నీ బంద్ చేసిండు,

మరి కేంద్రం లో వున్న నరేంద్ర మోడీ రైతులకు యూరియా , డి ఏ పి..నుండి మొదలుకుంటే వ్యవసాయ రంగానికి అన్ని విధాలుగా నరేంద్ర మోడీ సబ్సిడీ ఇచ్చి రైతులను ఆదుకుంటున్నాడు అని అన్నారు.

తెలంగాణ రాష్ట్రం వస్తె ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తాను ఆని చెప్పిండు .మరి నేను అడుగుతున్న కనీసం ఊరికి ఉద్యోగం అయిన వచ్చిందా అని శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు.

దసరా పండగ కు బతుకమ్మ చీరలు అని పంచిపెడుతుండు మరి ఇలాంటి చీరలే కడుతున్నారా కెసిఆర్ ఇంటి కుటుంబ సభ్యులు అని నేను అడుగుతున్న అని అన్నారు.

నరేంద్ర మోడీ ప్రభుత్వం వేయిస్తున్న రోడ్లు బాగున్నాయి, మరి ఎక్కడ అయిన కెసిఆర్ రోడ్లు వేయించిండా దర్వేశిపురం రేణుక ఎల్లమ్మ అమ్మవారి ముందు రోడ్ చూస్తే మరి అధ్వానంగా వుంది ఏ గ్రామంలో కి వెళ్ళిన రోడ్ల పరిస్థితి బాలేదు అని అన్నారు.

మీరందరూ ఆలోచించాలే కేంద్రం లో అధికారంలో వున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏ విధంగా అభివృద్ధి చేస్తుందో,మరి రాష్ట్రం లో వున్న కెసిఆర్ ప్రభుత్వం ఏ విధంగా వుందొ మీరే చెప్పండి అని అన్నారు.

మన గ్రామాలలో డంపింగ్ యార్డ్ కానివవ్వడి,మరుగుదొడ్లు కానివ్వండి, శ్మశాన వాటికలు కానివండి, ఈ విధంగా చెప్పుకుంటూ పోతే గ్రామములో జరుగుతున్న అభివృధి బిజెపి ప్రభుత్వం చేస్తున్నదే అని శ్రీనివాస్ గౌడ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పులకరం



బిక్షం,బిజెపి రాష్ట్ర నాయకులు వీరెల్లి చంద్ర శేకర్,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు,దాసొజు యాదగిరా చారి ,చిమ్మట వెంకన్న,గోనె ప్రవీణ్,నీలకంతం వెంకన్న,తీరందాస్ కనకయ్య,

బీజేపీ జిల్లా మీడియా కన్వీనర్ పాలకూరి రవి గౌడ్,విద్య సాగర్ రెడ్డీ,దా భూపాల్ రెడ్డి ,ఆవుల మధు,బిక్షమచారి,రాఖీ,వెంకట్,శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కలెక్టర్ కు వినతిపత్రం అందజేత

**బీఎస్పీ నేత మేడి ప్రియదర్శిని ...**
**నల్లగొండ జిల్లా వార్త మిర్రర్...**

నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బిఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన మేడి ప్రియదర్శిని అనంతరం బిఎస్పీ నాయకులు మాట్లాడుతూ నార్కట్ పల్లి మండలం బాజకుంట గ్రామ సర్పంచ్ ని తక్షణమే సస్పెండ్ చేయాలని ప్రియదర్శిని మేడి డిమాండ్ చేశారు. దళితుడిపై దాడి చేసిన సర్పంచ్ పై చట్టపరమైన చర్యలు తీసుకుని వెంటనే రిమాండ్ కు తరలించాలని డిమాండ్ చేశారు. ఒకవైపు దళిత బంధు ఇస్తామంటూ మరొకవైపు దళితులపై దాడులు చేయడం సిగ్గు చేటన్నారు. దళిత ముఖ్యమంత్రి నినాదం ఈ దశాబ్దపు ఘరానా మోసం అన్నారు. ఒక వైపు దళిత బంధు ఇస్తూ మరొకవైపు దళితులపై దాడులు చేస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వన్ని గద్దెదించాలన్నారు. దాడి చేసిన సర్పంచ్ ని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని ప్రియదర్శిని డిమాండ్ చేశారు. జిల్లా ఇన్చార్జిలు పూదరి నరసింహ, ఆదిమల్ల గోవర్ధన్, మహిళ జోనల్ కన్వీనర్ ఇంద్రవెల్లి కవిత,జిల్లా ఉపాధ్యక్షులు కోడి భీమ్ ప్రసాద్, నల్లగొండ నియోజకవర్గ ఇన్చార్జ్ అంకెపాక శ్రీను, నకిరేకల్ అధ్యక్షులు గద్దపాటి రమేష్,శివరామ కృష్ణ నాయకులు చెరుకుపల్లి శాంతి కుమార్, మేడి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎంపీటీసీ షబ్బీర్ తల్లిని పరామర్శించిన పాల్వాయి స్రవంతి..



**సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్**

మండలంలోని సర్వేల్ గ్రామం మాజీ యం.పి.టి.సి.షబ్బీర్ తల్లి గత కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో భాదపడుతున్నారు వారిని ఏఐసీసీ సభ్యురాలు మునుగోడు నియోజకవర్గ ఇంచార్జి పాల్వాయి స్రవంతి సర్వేల్ గ్రామానికి విచ్చేసి వారిని పరామర్శించారు ఆరోగ్య పరిస్థితిల గురించి అడిగి తెలుసుకుని మనో ధైర్యాన్ని ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మునగాల రమణరెడ్డి,గుత్తా రవిందర్ రెడ్డి,అక్బర్,జక్కిడి చంద్ర రెడ్డి,మైలరం రాములు,అందె నరేష్ యాదవ్,బైకనినరేందర్ యాదవ్,సర్వేలు మాజీసర్పంచ్ మానుపాటి సత్తీష్,చింతల లింగస్వామి,చెక్క కిరణ్మహేష్,మినుగుగోపాల్,లచ్చు తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులను రద్దు చేపియాలని ఎస్.ఐ కి వినతి

**-బిజెపి మండల కార్యదర్శి బండమీది కిరణ్ కుమార్**
**సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్**

మండలంలో మూడు వైన్ షాపుల ద్వారా బెల్ట్ షాపులలో ప్రతి గ్రామాలలో మద్యం ఏరులై పారుతుందని వాటిని అరికట్టే విధంగా చూడాలని స్థానిక ఎస్సై యుగేందర్ గౌడ్ కి బిజెపి మండల కార్యదర్శి బండమీది కిరణ్ కుమార్ వినతి పత్రం అందజేశారు.అనంతరం మాట్లాడుతూ మండల పరిధిలో 100కు పైగా బెల్టు షాపులు ఎటువంటి పరిమిషన్ లేకుండా 24 గంటలు సమయం అనేది లేని యెడల ప్రతి గ్రామంలో విచ్చలవిడిగా అమ్మకాలు చేస్తున్నారన్నారని. వీటివల్ల గ్రామంలో ఉన్న కొన్ని కుటుంబాల నుండి వ్యక్తులు మందుకు బానిసలై తాగి రోడ్లమీద పడిపోతే ఆ కుటుంబాలు బయటికి చెప్పుకోలేక ఎంతో మనోవేదనకు గురవుతున్నారని వివరించారు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే మందు ధరలు వైన్ షాప్ ద్వారా ప్రభుత్వం ఖజానా నింపుకుంటూ పేదవారి పొట్టను కొడుతున్నారు.వైన్ షాపుల సంబంధించిన వ్యక్తులు పరిమితి దాటి ప్రతి ఊర్లో 5 లేదా 6 బెల్ట్ షాపులను సొంత లాభాల కోసం అధికారులతో కుమ్మక్కై విచ్చలవిడిగా బ్లాక్ దందా చేస్తూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడడం ఎంతవరకు సమంజసం ఆడపడుచుల జీవితాలను అయోమయంలో పడవేస్తున్నారూ. తక్షణమే పర్మిషన్ లేనటువంటి బెల్టు షాపులను సీజ్ చేయాలని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పోలగోని సత్తయ్య ఈదుల రాకేష్ తదితరులు పాల్గొన్నారు




## బహుజన నిర్మాణమే లక్ష్యం



**:- రామావత్ రమేష్ నాయక్**
**దేవరకొండ డిసెంబర్ 12 వార్త మిర్రర్ ::**

దేవరకొండలో అంబేద్కర్ గ్రంథాలయంలో సోమవారం నాడు జరిగిన సమావేశంలో బహుజన్ సమాజ్ పార్టీ దేవరకొండ మున్సిపాలిటీ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బహుజన్ సమాజ్ పార్టీ దేవరకొండ అసెంబ్లీ ఇంచార్జ్ రామావత్ రమేష్ నాయక్

నియోజకవర్గ అధ్యక్షులు ఎర్ర కృష్ణ జాంబవ్ పాల్గొని మాట్లాడుతూ గ్రామాల్లో బహుజన్ సమాజ్ బలోపేతం కోసం కృషి చెయ్యాలి భారత రాజ్యాంగం ప్రమాదంలో భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలంటే అది బహుజన్ సమాజ్ పార్టీతోనే సాధ్యమైతదని భారత రాజ్యాంగాన్ని మేనిఫెస్టోలుగా నడుస్తున్నటువంటి ఏకైక పార్టీ బహుజన సమాజ్ పార్టీ ఇలా పేదల బతుకులు మారాలంటే బహుజన రాజ్యం సాధించాలని డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తన ఉన్నతమైనటువంటి పదవిని వదిలి మన కోసం వచ్చారు తను చేసిన త్యాగం మరువలేనిది ప్రతి ఒక్కరం కలిసి ఐక్య మతంగా బహుజన రాజ్యాన్ని సాధించాలని అన్నారు. మునిసిపాలిటీ అధ్యక్షులుగా అట్టికేశ్వరం.దయాకర్ ఉపాధ్యక్షులుగా మాతంగి.వెంకన్న ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ ఇమ్రాన్ కార్యదర్శిగా అంకురి స్రావణ్ కోశాధికారిగా మాతంగి.జాన్ లను ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో బాంసెఫ్ నాయకులు డా.రాజారావు శ్రీరామదాసు తరుణ్ చారి రవి నాయక్ సురేష్ తదితరులు ఉన్నారు.

# గురుకులాలకు, సంక్షేమ హాస్టళ్లకు శాశ్వత భవనాలు నిర్మించాలి




**-ఎస్ ఎఫ్ ఐ మిర్యాలగూడ వార్త మిర్రర్:**

విద్యార్థి ఉద్యమాల ఊయల ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే ఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా 17వ మహాసభల ను జయప్రదం చేయాలని సోమవారం మిర్యాలగూడ పట్టణంలో సుమారు నాలుగువేల మంది విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగినది. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ ఉద్యమాల పుట్టినిల్లు తెలంగాణ గడ్డ పై ఈనెల 13న హైదరాబాదులో నిర్వహించే విద్యార్థి భారీ ప్రదర్శనకు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు. ఈ భారీ విద్యార్థి ప్రదర్శన నిర్వహిస్తున్నామని అన్నారు. దేశం లో పేద ,మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే డిమాండ్ తో తెలంగాణ రాష్ట్ర ఉస్మానియా యూనివర్సిటీ రవీంద్రనాథ్ ఠాగూర్ ఆడిటోరియంలో 4రోజులపాటు ఈ మహాసభలు జరుగుతున్నాయని.దేశంలో బిజెపి ప్రభుత్వం తీసుకువస్తున్న నూతన విద్యా విధానంపై, ఈ మహాసభల్లో సుదీర్ఘంగా చర్చ జరుపుతున్నామని అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం పేద, మధ్యతరగతి విద్యార్థులను ఉన్నత చదువులను దూరం చేయడానికి ఈ నూతన విద్యా విధానాన్ని తీసుకువస్తున్నారని, దీనికి వ్యతిరేకంగా అందరికీ విద్యా ఉపాధి అందించేంతవరకు బిజెపి ప్రభుత్వం పైన చావు రేవో తెలుచుకోవడం కోసం బలమైన సమరశీల విద్యార్థి ఉద్యమాలు నిర్మించడం కోసం ఈ మహాసభలు వేదిక కానున్నాయని అన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ యూనివర్సిటీలను అభివృద్ధి చేయకుండా ప్రైవేట్ యూనివర్సిటీలకు రెడ్ కార్పెట్ పరిచి స్వాగతం పలుకుతున్నారని అన్నారు. మోదీ, అమిత్ షా మతోన్మాదానికి కాషాయికరణకు వ్యతిరేకంగా పోరాటం కోనసాగిస్తామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎస్సీ ,ఎస్టీ, బీసీ, పేద, మధ్యతరగతి ఉపకార వేతనాల నిలిపివేతను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నూతన గురుకులాలు సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని అద్దె భవనాలతో విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు. తక్షణమే పేద, మధ్యతరగతి విద్యార్థులు చదువులు దృష్టిలో పెట్టుకొని విద్యారంగానికి అధిక బడ్జెట్ కేటాయించి విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కోర్ర సైదా నాయక్ ,పట్టణ కార్యదర్శి మూడవత్ జగన్ నాయక్, దామరచర్ల మండల కార్యదర్శి ధీరవత్ వీరన్న ,వేములపల్లి మండల కార్యదర్శి పుట్ట సంపత్, తరుణ్ ,ఉపేందర్ , శ్రీకాంత్ ,కొటేష్, శ్రీను ,అఖిల్, మహేష్, రాఖి ,వంశీ ,మని తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప పడిపూజలతో మారుమోగిన మహేశ్వరం నియోజకవర్గం



**రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్.**

కందుకూరులోని టంకరి రాంరెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగిన వీరబోయిన సాయి శంకర్ గురుస్వామి 18వ మెట్టు పడిపూజలో మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ పాల్గొన్నారు.

బడంగ్ పేట కార్పొరేషన్ రిపోర్టర్ కృష్ణ గురుస్వామి 18వ మెట్టు పడిపూజ కర్మన్ ఘాట్ అయ్యప్ప స్వామి దేవాలయంలో జరిగింది. సైదాబాద్ లో నిరంజన్ యాదవ్ నిర్వహించిన హరిహరసుతుడి పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందెల శ్రీరాములు.శబరిమలై వాసుడి గురుస్వాముల ఆశీస్సులు తీసుకున్నారు. పూజాక్రతువులో పాల్గొన్న శ్రీరాములు సహా మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ కన్వీనర్ ఎల్మేటి దేవేందర్ రెడ్డి ఎంపిపి మంద పాండుజ్యోతిలను సన్మానించారు స్వాములు.

ఈ కార్యక్రమంలో మీర్ పేట కార్పొరేటర్ భిక్షపతి చారి శశివర్దన్ రెడ్డి గురుస్వాములు సాధ మల్లారెడ్డి బొక్క సత్యనారాయణరెడ్డి యెగ్గిడి సత్తయ్య వెంకటరెడ్డి జంగారెడ్డి ప్రభాకర్ రెడ్డి భూమిరెడ్డి ప్రవీణ్ మహిపాల్ రెడ్డి వెంకటేశ్ సహా పలువురు బీజేపీ బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.



# అంగన్వాడి టీచర్లు,ఆయాలుఅంకిత భావంతో పనిచేయాలి

**మాతా శిశు సంరక్షణ కు ప్రభుత్వం కట్టుబడి ఉంది**
**అంగన్వాడి టీచర్లు మరియు ఆయా పోస్టుల నియామక పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి**

**వార్త మిర్రర్ ప్రతినిధిసూర్యాపేట జిల్లా డిసెంబర్ 12**



హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంగన్ వాడి టీచర్లుగా, ఆయాలుగా నూతనంగా నియామకమైన వారికి నియమక ఉత్తర్వులను సోమవారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన అంగన్వాడి కార్యకర్తలు అంకితభావంతో పనిచేసి ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలన్నారు.మాతా శిశు రక్షణ సంరక్షణ కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రభుత్వ అంగన్వాడీల ద్వారా అందించే సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అందించాలన్నారు. ప్రభుత్వం అన్ని శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలకు భారీ సంఖ్యలో నోటిఫికేషన్లు జారీ చేసి భర్తీ చేస్తుందన్నారు.నిరుద్యోగ యువతకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తుందన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఉద్యోగాలు పొందిన అంగన్వాడి టీచర్లు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలోని జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి గరిడేపల్లి ఎంపీపీ పెండెం సుజాత శ్రీనివాస్ గౌడ్ మఠంపల్లి ఎంపీపీ పార్వతి కొండ నాయక్ పచ్చిపాల ఉపేందర్అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# సిఎం కేసీఆర్ తోనే గ్రామాల అభివృద్ధి







-సీఎం కేసీఆర్ పాలనలో అన్ని వర్గాలకు సమూచిత స్థానం :::
-టీఆర్ఎస్ హాయంలో పల్లె వాసుల జీవన ప్రమాణాలు మెరుగు :::
-అంబ భవాని, కంబాలపల్లి, పొగిళ్ళ లిఫ్టులతో నేరడుగొమ్ము, చందంపేట మండలాలు సస్యశ్యామలం :::
-నేరడుగొమ్ము మండలం చిన్నమునిగల్,వైజాక్ కాలనీ గ్రామాలలో రూ.40లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన :బీ:
-" ఊరు -మన ప్రభుత్వం-మన పథకాలు"
- దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

**నేరేడు గోమ్ము డిసెంబర్ 12 వార్త మిర్రర్ :**

సిఎం కేసీఆర్ తోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్

అన్నారు.సోమవారం ఊరు మన ప్రభుత్వం-మన పథకాలు" కార్యక్రమం భాగంగా నేరడుగొమ్ము మండలం చిన్నమునిగల్ గ్రామంలో రూ.20లక్షల,వైజాక్ కాలనీ గ్రామంలో రూ.20లక్షల పనులకు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా గ్రామాలలో ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ కి ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా అని ఆయన అన్నారు.ప్రతీ నెల పల్లె ప్రగతి కింద నిధులను మంజూరు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఆయన అన్నారు.సీఎం కేసీఆర్ వచ్చాక ఆసరా పెన్షన్లు,నిరంతర ఉచిత కరెంటు, ఆడపిల్ల పెళ్లికి ఆర్థిక సాయం చేసుకుంటున్నామంటూ.. ఏ పైరవీ చేయకుండానే షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మితోనే ఆడపిల్ల పెళ్లి చేసుకుంటున్నారని ప్రభుత్వ సంక్షేమం అని ఆయన వివరించారు. అంబ భవాని, కంబాలపల్లి, పొగిళ్ళ లిఫ్టులతో నేరడుగొమ్ము, చందంపేట మండలాలు సస్యశ్యామలం కావడం జరుగుతుంది అని ఆయన అన్నారు.గ్రామాలు సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది అని ఆయన తెలిపారు.ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శం అని ఆయన అన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమంతో పాటు అన్ని మతాల పండుగలను అధికారికంగా నిర్వహిస్తూ సమైక్యతా భావాన్ని చాటుతున్నారని పేర్కొన్నారు.టీఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తుంది అని ఆయన అన్నారు. గ్రామాలలో నివసిస్తున్న ప్రజల సంక్షేమానికి సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని పథకాలను తెలంగాణలో అమలు చేస్తున్నారని ఆయన వివరించారు. 2014 కు ముందు పాలించిన జెండాలు గ్రామాలను నిండా ముంచితె, ప్రతీ గ్రామానికి కోట్ల రూపాయలు తెచ్చి లెపింది గులాబీ జెండా అని అన్నారు. ప్రధాని మోడీ సొంత రాష్ట్రం అయిన గుజరాత్ లో సైతం నేటికీ వ్యవసాయానికి ఇస్తున్న కరెంట్ కేవలం 6గంటలు మాత్రమే అని ఆయన హెద్దేవా చేశారు. 2014 కు ముందు మేమే గొప్ప నాయకులం అని చెప్పుకునే పాలకుల హాయం లో కనీసం త్రాగడానికి నీరు దొరకలేదని ఆయన విమర్శించారు. రైతు బంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి,24 గంటల కరెంట్ వంటి పథకాల తో పాటు పంచాయితీ ల పరిధి లో అంతర్గత రహదారులు , సౌకర్యాల కోసం కోట్లాది రూపాయలు ఇచ్చి ముఖ్యమంత్రి కేసీఆర్ పల్లెల లో జీవన ప్రమాణాలు పెంచారని కొనియాడారు. దేశ ప్రజలు , మేదావులు కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాణావత్ పద్మహన్మ నాయక్,జడ్పీటీసీ కేతవత్ బాలు,%ూాజూ% చైర్మన్ ముక్కమల్ల బాలయ్య,సర్పంచుల ఫోరం అధ్యక్షులు లోకసాని తిరపతయ్య,వైస్ ఎంపీపీ అరేకంటి రాములు,ఎంపీటీసీ వాంకునవత్ బిక్కు,సర్పంచులు దూడ బావోజి,కేతవత్ జంకుసోమ్లా నాయక్,మాజీ మార్కెట్ డైరెక్టర్ వాడిత్య బాలు,పల్స వెంకటయ్య,బైరెడ్డి కొండల్ రెడ్డి,బోడ్డుపల్లి కృష్ణ,బషీర్,పంబలా అంజయ్య,కో-ఆప్షన్ సభ్యులు పాషా,లావుడ్య రమేష్,ముక్కమల్ల సాయన్న,వంకూనవత్ నాగు నాయక్,భరత్,చెన్న నాయక్,దేవుడు,లచ్చున్న,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బిటి రోడ్లకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత



- బిటి రోడ్ల మరమ్మతులకు,బిటి రోడ్లకు నిధులు మంజూరు
-నియోజకవర్గంలో 105.12కోట్లతో బిటి రోడ్లకు నిధులు మంజూరు
-రూ.41.59కోట్లతో పంచాయతీ రాజ్ రోడ్ల మరమ్మతులు
-ఆర్ అండ్ బి రోడ్లకు రూ.33కోట్లు మంజూరు
-ట్రైబల్ వెల్ఫేర్ రోడ్లకు రూ.30.53కోట్లు మంజూరు
-కొండమల్లెపల్లి నుంచి పాల్వాయి రోడ్డుకు రూ.9కోట్లు
-దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

**దేవరకొండ డిసెంబర్ 12 వార్త మిర్రర్**

దేవరకొండ నియోజకవర్గంలో బిటి రోడ్ల మరమ్మతులకు,బిటి రోడ్లకు నిధులు మంజూరు కావడం జరిగింది అని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.సోమవారం ఎమ్మెల్యే క్యాంపు జరిగిన విలేకరుల కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.....రూ.41.59కోట్లతో పంచాయతీ రాజ్ రోడ్ల మరమ్మతులు చేయనున్నట్లు ఆయన తెలిపారు.ఆర్ అండ్ బి రోడ్లకు రూ.33కోట్లు మంజూరు కావడం జరిగింది అని ఆయన తెలిపారు.ట్రైబల్ వెల్ఫేర్ రోడ్లకు రూ.30.53కోట్లు మంజూరు కావడం జరిగింది అని ఆయన తెలిపారు.కొండమల్లెపల్లి నుంచి పాల్వాయి రోడ్డుకు రూ.9కోట్లు మంజూరు కావడం జరిగింది అని ఆయన అన్నారు. నెల్వలపల్లి వద్ద బిడ్జి నిర్మాణానికి రూ.4కోట్లు మంజూరు కావడం జరిగింది అని ఆయన అన్నారు.

ప్రభుత్వం బిటి రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తుంది అని ఆయన తెలిపారు. త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు.విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ,జడ్పీటీసీ మారుపాకుల సురేష్ గౌడ్,రైతు బంధు అధ్యక్షుడు శిరందాసు కృష్ణయ్య,వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు టివిఎన్ రెడ్డి,రాజినేని వెంకటేశ్వర్ రావు,ముత్యాల సర్వయ్య,హన్మంత్ వెంకటేష్ గౌడ్,పసునూరి యుగేందర్ రెడ్డి,వైస్ ఛైర్మన్ రహత్ అలీ,వేముల రాజు,భాస్కర్ రెడ్డి,బోడ్డుపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## జనవరి 6న జరగబోయే బెంగళూరు
# ఎమ్మార్పీఎస్ జాతీయ మహాసభను విజయవంతం చేయాలి

-మాదిగ యువకులు మరో పోరాటానికి సిద్ధం కావాలి
-ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి సూర్యాపేట జిల్లా ఇంచార్జ్ బొజ్జ సైదులు మాదిగ

**వార్త మిర్రర్ ప్రతినిధి సూర్యాపేట జిల్లా డిసెంబర్ 12**



హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని టౌన్ హాల్ నందు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ముఖ్య కార్యకర్తల సమావేశం చింతిరాల బాలచంద్రుడు అధ్యక్షుతన నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి సూర్యాపేట జిల్లా ఇంచార్జ్ బొజ్జ సైదులు మాదిగ పాల్గొని మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జనవరి 6న జరగబోయే బెంగళూరు ఎమ్మార్పీఎస్ జాతీయ మహాసభను విజయవంతం చేయాలని ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ ఈ శీతకాల పార్లమెంట్ లోని వర్గీకరణ బిల్లు పెట్టాలని సంస్థగత నిర్మాణంలో భాగంగా మాదిగ యువకులు మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు

ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గల్లా వెంకటేశ్వర్లు మాదిగ చింతిరాలనాగయ్య మాదిగ మంద వెంకటేశ్వర్లు మాజీ ఎమ్మార్పీఎస్ నాయకులు శ్రావణ్ కుమార్ మాదిగ కౌన్సిలర్ ముత్యాలు ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బచ్చలకూరి ప్రసాద్ మాదిగ ఓశయ్య రాములు ఎమ్మార్పీఎస్ టౌన్ విభాగం మాదాసు గోపి రాజేష్ కరుణాకర్, ఆవి రేణి మహేష్, లక్ష్మీనారాయణ, రాజేష్, మహేష్, బాబు, కొండల్ తదితరులు పాల్గొన్నారు

## పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులుతప్పనిసరిగానిర్వహించాలి



**8:30 నుండి 9:30 వరకు సాయంత్రం**
**4: 45 నుండి 5:45 వరకు నిర్వహణ**
**విద్యాధికారి భూక్య సైదా నాయక్**
**వార్త మిర్రర్ ప్రతినిధి సూర్యాపేట జిల్లా డిసెంబర్ 12**

హుజూర్ నగర్ మండలంలోని ఉన్నత పాఠశాలలలో సూర్యాపేట జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశానుసారం పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను ఉదయం 8:30 నుండి 9:30 గంటల వరకు, సాయంత్రం 4: 45 నుండి 5:45 వరకు తప్పనిసరిగా నిర్వహించాలని,ప్రత్యేక తరగతులను ప్రధానోపాధ్యాయులు మానిటరింగ్ చేయాలని తెలియజేశారు. ఈ ప్రత్యేక తరగతులలో విద్యార్థులకు ఆయా సబ్జెక్టులకు సంబంధించిన అంశాలపై స్లిప్ టెస్టులు మరియు విద్యార్థులకు ఉన్న అనుమానాలను నివృత్తి చేస్తూ తరగతులను నిర్వహించాలన్నారు. విద్యార్థుల హాజరు శాతం 100 శాతం ఉండేటట్లు చూడాలన్నారు.

## మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ నూతన పట్టణ కమిటీ ఎన్నిక

**పరకాల : వార్త మిర్రర్**



మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ నూతన పరకాల పట్టణ కమిటీని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ ప్రకటించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.

మాదిగ విద్యార్థులు అంకితభావంతో జాతి భవిష్యత్తుకు పునాదులు వేయాలని అన్నారు. సోమవారం పట్టణ కమిటీలో ఎన్నికైన వారు.

ఎమ్మెస్ఎఫ్ పరకాల పట్టణ అధ్యక్షులుగ బొచ్చు ప్రశాంత్ మాదిగ, అధికార ప్రతినిధి ఒంటేరు వరుణ్, ప్రధాన కార్యదర్శి అజయ్ మాదిగ, ఉపాధ్యక్షులు బొచ్చు నాగరాజు, జోసఫ్, కార్యదర్శి ములుగురి భాను, కోకిల తిరుపతి, కోశాధికారి కోయాడ ప్రవీణ్, ప్రచార కార్యదర్శి బొచ్చు అంజి, సంయుక్త కార్యదర్శి గూడెల్లి రవి రాకేష్, కార్యవర్గ సభ్యులు బొజ్జ వినయ్, లంక దాసరి అరుణ్, ఏకు రవిచందు, ఏకు ప్రణయ్ మాదిగలను ఎన్నుకున్నట్లు ఏక శంకర్ మాదిగ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ బొచ్చు మోహన్ మాదిగ, ఎమ్మెస్ఎఫ్ మండల అధ్యక్షులు బొజ్జ హేమంత్, మండల ప్రధాన కార్యదర్శి కోకిల ప్రేమ్, పవన్, ఉదయ్, శివమాదిగలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలకు సైన్స్ పరికరాలు అందజేత

**ప్రభుత్వ పాఠశాలల్లో లాబ్స్ అభివృద్ధికి నిధులు కేటాయించడం అభినందనీయం**
**ఎంఎల్ఏ శానంపూడి సైదిరెడ్డి**
**వార్త మిర్రర్ ప్రతినిధి**
**సూర్యాపేట జిల్లా డిసెంబర్ 12**

హుజూర్ నగర్ మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలైన అమరవరం లింగగిరి బూరుగడ్డ కరక్కాయల గూడెం మరియు హుజూర్ నగర్ పట్టణంలోని గర్ల్స్ హై స్కూల్ బాయ్స్ హై స్కూల్ కు హుజూర్ నగర్ జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి జిల్లా పరిషత్ నిధుల నుండి ప్రతి స్కూలుకు ఒక లక్ష రూపాయల విలువైన సైన్స్ పరికరాలను శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి చేతుల మీదుగా వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులుకు అందచేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో లాబ్స్ అభివృద్ధికి నిధులు కేటాయించడం అభినందనీయమన్నారు సైన్స్ ల్యాబ్స్ ఉపయోగించుకొని తరగతి బోధన చేయాలన్నారు ఉపాధ్యాయులు పిల్లలకు పాఠశాల స్థాయిలోనే శాస్త్రీయ దృక్పథాన్ని సృజనాత్మకతను పెంపొందించేలా కృషి చేయాలన్నారు తెలంగాణ రాష్ట్రంలో సైన్స్ అండ్ టెక్నాలజీ డెవలప్మెంట్ కు రాష్ట్ర ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని తెలియజేశారు మన ఊరు మనబడి ద్వారా పాఠశాలలో అదనపు గదులు నిర్మాణం మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు తెలంగాణ వచ్చిన తర్వాత రాష్ట్రంలో 1000 పైగా గురుకులాలు 500 పైగా కేజీబీవీ పాఠశాలలు 200 పైగా మోడల్ స్కూల్స్ ఏర్పాటు చేసిందన్నారు విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు హుజూర్నగర్ నియోజకవర్గంలో పాఠశాలలకు అంగన్వాడి కేంద్రాలకు మౌలిక వసతులు కల్పనకు తన సిడిపి నిధుల ద్వారా నిధులు కేటాయించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచులు సుజాత అంజిరెడ్డి కర్నాటి అంజిరెడ్డి షేక్ సలీమా రంజాన్ జయమ్మ ధన మూర్తి ఎంపీటీసీ సభ్యులు వల్లభనేని విజయలక్ష్మి కాశమ్మ సర్వయ్య టిఆర్ఎస్ నాయకులు అలీ బెల్లంకొండ అమర్ ప్రధానోపాధ్యాయులు పెనుగొండ శ్రీనివాస్ ఉదయశ్రీ నలబోలు శ్రీనివాస్ రెడ్డి బీరం శ్రీనివాస్ రెడ్డి అబ్దుల్ లతీఫ్ నరసయ్య శ్రీనివాస్ ప్రభాకర్ రావు వసంతరావు తదితరులు పాల్గొన్నారు



## విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కి ఘన స్వాగతం పలికిన ఆమనగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్



**తలకొండపల్లి వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 12**

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలంలో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి ఘన స్వాగతం పలుకుతూ శాలువాతో సత్కరించిన ఆమనగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్ ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు రమేష్. చింతలపల్లి బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు విజేందర్. క్రిష్. నరేందర్ తదితరులు పాల్గొన్నారు

## నూతన గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



**తలకొండపల్లి వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 12**

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం జులపల్లి గ్రామంలో శేఖర్ రెడ్డి గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి. అమంగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సీఎం శ్రీనివాస్ యాదవ్ మండల గ్రామాల ప్రజా ప్రతినిధులు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## ఢిల్లీలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభించడం శుభ పరిణామాలకు నాంది

**రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్.**



జాతీయ పార్టీగా అవతరించిన బీఆర్ఎస్ దేశరాజధానిపై దృష్టిపెట్టిందని ఢిల్లీలో భారత రాష్ట్ర సమితి పార్టీ నూతన కార్యాలయం ప్రారంభానికి ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ఈ నెల 14న ఢిల్లీలోని సర్దార్‌పటేల్ మార్గ్‌లో బీఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయాన్ని ప్రారంభించనున్నారని ఇది శుభ పరిణామం అని బిఆర్ఎస్ పార్టీ ఎల్బీనగర్ ఇంచార్జ్ ముద్దగొని రామ్మోహన్ గౌడ్ సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ రాజకీయ చరిత్ర లోని బిఆర్ఎస్ పార్టీ చరిత్ర సృష్టిస్తుందని ప్రజలకు అండగా ఉంటూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందని మన ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వం లొ ముందిచూపీతో చేసే అభివృద్ధి పనులు దేశ రాజకీయాల్లో కీలకపాత్ర పోషిస్తుంది ఆయన అన్నారు..

## స్ఫూర్తి సహకారంతో ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత మంచినీరు



ప్రారంభించిన గ్రామ సర్పంచ్ శికిల మెట్ల శ్రీహరి

**యాదాద్రి వార్త మిర్రర్**

సంస్థాన్ నారాయణపూర్ గ్రామము లో నాంది ఐ ప్యూర్ వాటర్ ద్వారా స్పందన స్ఫూర్తి వారి సహకారంతో గ్రామంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు అంగన్ వాడీ సెంటర్ల లోని విద్యార్థిని విద్యార్థులకు 1600 మంది పిల్లలకు మంచినీరు ఉచితముగా పాఠశాల

వద్దకే ఆటో ద్వారా అందించు కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభించిన గ్రామ సర్పంచ్ శికిలమెట్ల శ్రీహరి ,ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గ్రామ ప్రజలు తెలంగాణ బిక్షం, దూసరి వెంకటేష్ , ,గుండమల్ల సతీష్, వలిగొండ యాదయ్య, శికిలమెట్ల ప్రభాకర్, నాంది ఐ ప్యూర్ వాటర్ సభ్యులు శికిలమెట్ల మాధవి, సూరపల్లి సింధు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనర్ ను కలిసిన కేయూ విద్యార్థి సంఘ జాక్ నేతలు

**పరకాల : వార్త మిర్రర్**



వరంగల్ పోలీస్ కమిషనర్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఏవి రంగనాథ్ ను కేయూ ఇద్దరి సంఘాల జాక్ నేతలు సోమవారం ఆయన కార్యాలయంలో కలసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# కిష్టరాయినపల్లి కాంగ్రెస్ పార్టీ కి షాక్”

**-ప్రభుత్వం చేసే అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరికలు**

**- ఎమ్మెల్యే రవీంద్ర కుమార్**

**చింతపల్లి డిసెంబర్ 12 వార్త మిర్రర్**



పేదల అభ్యున్నతికి బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుంది అని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చింతపల్లి మండల కిష్టరాయినపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలగోని మల్లయ్య,కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గోగుల జగన్, వీరమల్ల నరేందర్ లు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలు,పట్టణాల రూపురేఖలు మారిపోయాయని అన్నారు. ప్రతీ గ్రామంలో పల్లె ప్రకృతి వనం,వైకుంఠ ధామం,డంపింగ్ యార్డు,రైతు వేదికలను ప్రభుత్వం నిర్మిస్తున్నదని అన్నారు.గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం అధిక మొత్తంలో నిధులు మంజూరు చేస్తున్నదని అన్నారు. గ్రామాల్లో గతంలో అడుగంటిన చెరువులన్నీ ప్రస్తుతం జలకళ తో దర్శనమిస్తున్నాయని అన్నారు.అనేక గ్రామాల్లోనూ ఇంటింటికీ మిషన్ భగీరథ పథకం ద్వారా స్వచ్ఛమైన తాగు నీరు అందుతున్నదని అన్నారు.ప్రతీ పల్లెకు పక్కా రోడ్డును నిర్మించాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తున్నదని అన్నారు. గ్రామాల్లోనూ మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయని అన్నారు. రైతులకు పంట పెట్టుబడిసాయం చేయాలనే ధృఢ సంకల్పంతో రైతు బంధు, రైతు బీమా వంటి చారిత్రాత్మక పథకాలను సీఎం కేసీఆర్ రూపకల్పన చేశారని అన్నారు. ఈ రెండు పథకాలు దేశానికే దిక్సూచిగా మారాయని అన్నారు.పేదింటి ఆడపిల్లల పెండ్లి కోసం కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ద్వారా రూ.1,00,116 మేనమామ కట్నంగా ప్రభుత్వం అందజేస్తున్నదని చెప్పారు. వితంతువులు,ఒంటరి మహిళలు,దివ్యంగులు, వృద్ధులకు,బీడీ కార్మికులకు ప్రభుత్వం పెన్షన్ అందజేస్తున్నదని అన్నారు. రైతులకు నిరంతరం కరెంట్ అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ది అని ఆయన అన్నారు.రైతులకు అండగా బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అని ఆయన అన్నారు.సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు,రాష్ట్ర అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీల కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఆయన అన్నారు.ప్రతీ కార్యకర్త కుటుంబానికి గులాబీ పార్టీ అండగా నిలుస్తున్నదని భరోసా ఇచ్చారు.బిఆర్ఎస్ పార్టీలో రూ.100 చెల్లించి క్రియాశీలక సభ్యత్వం పొంది మృతిచెందిన కార్యకర్త కుటుంబానికి రూ.2 లక్షల బీమా చెక్కును అందజేస్తున్నామని అన్నారు.సభ్యత్వాల నమోదులో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో బిఆర్ఎస్ పార్టీ ఉన్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, టివియన్ రెడ్డి,పసునూరి యుగేందర్ రెడ్డి,శిరందాసు కృష్ణయ్య,రాజినేని వెంకటేశ్వర రావు,వేముల రాజు,బోడ్డుపల్లి కృష్ణ,బిఆర్ఎస్ నాయకులు బాలగోని శ్రీను,ఎటెల్లి జంగయ్య,ఎలిశెట్టి గోవింద్, గ్రామ ఉపాధ్యక్షుడు మోర శ్రీశైలం,ప్రధాన కార్యదర్శి ఎట్టెల్లి శివ,వల్లపు వెంకటేష్,వల్లపు లక్ష్మన్,ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 98వ వారోత్సవాలను జయప్రదం చేయండి




**- పల్లా వెంకట్ రెడ్డి సిపిఐ జాతీయ సమితి సభ్యులు,మాజీ ఎమ్మెల్యే**

**దేవరకొండ డిసెంబర్ 12 వార్త మిర్రర్ ::::**

దేవరకొండ పట్టణంలోని పల్లా పర్వత్ రెడ్డి భవన్ సిపిఐ కార్యాలయంలో జరిగిన దేవరకొండ, చందంపేట,నేరేడుగొమ్ము మండలాల మండల కౌన్సిల్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై లిసిపిఐ జాతీయ సమితి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ పల్లా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.....సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, భూస్వామ్య పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు, త్యాగాలతో ఏర్పడినది భారత కమ్యూనిస్టు పార్టీ అని దున్నేవాడిదే భూమి అనే నినాదంతో దేశవ్యాప్తంగా భూ పోరాటలు నిర్వహించి వేలాది ఎకరాలు భూ పంపిణీ చేసిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకె దక్కిందన్నారు.తాడిత,పీడిత ప్రజల పక్షాన రైతులు కార్మికుల పక్షాన నిలబడి ఎన్నో సమరశీల పోరాటాలు చేస్తూ అనేక త్యాగాల చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక రైతు వ్యతిరేక విధానాలపై బలమైన ఉద్యమాలు నిర్వహించాలని అన్నారు. దున్నేవాడిదే భూమి కావాలని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని నడిపి వేలాది మంది మృత వీరుల త్యాగం తో లక్షలాది ఎకరాల భూమి పేదలకు పంచిన చరిత్ర ఎర్రజెండాదే అని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలను తీవ్రతరం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి, జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ.... ప్రజా సమస్యలపై సిపిఐ నిరంతరం పోరాడుతుందని అన్నారు. రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న పాలకుల విధానాలు తిప్పికొట్టాలని అన్నారు. ఉద్యోగాల కల్పన కోసం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమించాలని కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నేటికీ అవి అమలు చేయకపోవడం అదేవిధంగా ప్రభుత్వ రంగ సంస్థలు రైల్వే ,ఎల్ ఐ సి,బిఎస్ఎన్ఎల్,ఎయిర్ఇండియా, విశాఖ ఉక్కు కార్పొరేట్ శక్తులకుఅమ్ముతున్నారని దేశాన్ని అధోగతి పాలు చేస్తుందని అదేవిధంగా బిజెపి ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీల అమలు కోసం పోరాటాలు నిర్వహించాలని అదేవిధంగా ప్రజా సమస్యలే అజెండాగా భారత కమ్యూనిస్టు పార్టీ ముందుకు సాగుతుందని రాబోయే రోజులలో కమ్యూనిస్టు పార్టీ ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజా సమస్యలే అజెండాగా ముందుకు సాగుతుందని అదేవిధంగా భారత కమ్యూనిస్టు పార్టీ 98వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డిసెంబర్ 26న గ్రామ గ్రామ పార్టీ జెండాలు తోరణాలతో అలంకరించి పార్టీ జెండాను ఎగురవేయాలని ఆయన అన్నారు

ఈ కార్యక్రమం యాసాని పాండురంగారెడ్డి అధ్యక్షతన జరిగింది

ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామావత్ అంజయ నాయక్ ,ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ, మండల కార్యదర్శులు పార్లపల్లి కేశవరెడ్డి, ఉప్పునుంతల వెంకటయ్య, బొమ్మ అచ్చయ్య, సహాయ కార్యదర్శి నూనె రామస్వామి, మండల కార్యవర్గ సభ్యులు కౌన్సిల్ సభ్యులు పందిరి జనార్దన్ రెడ్డి దేపా సుదర్శన్ రెడ్డి ,వలమల్ల ఆంజనేయులు,జూలూరి వెంకట్రాములు,జక్క మాధవ రెడ్డి, కిన్నెర యాదయ్య, పందుల యాదయ్య, పల్లా రంగారెడ్డి,మోగిల్లా వెంగలయ్య,నాగవరం జగన్మోహన్ రావు, ఎండి మైనోద్దీన్ తదితరులు పాల్గొన్నారు



## సి.సి రోడ్డు పనులు పర్యవేక్షించిన చంపాపేట్ కార్పొరేటర్..వంగా

**రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్.**

ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలో రామచిలకల బస్తి లో ఎల్.బి నగర్ బీజేపీ చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి నిర్మిస్తున్న సి.సి రోడ్డు పనుల జి.హెచ్.ఎం.సి అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా వంగ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు పనులు పూర్తయిన అనంతరం రోడ్డు రెండు వైపులా నాలుగు అడుగుల ఫుట్ పాత్ నిర్మాణం పనులు జరుగుతాయని రామచిలకల బస్తి ఒక ఆదర్శ బస్తి గా రూపొందుతుందని అన్నారు రోడ్డు నిర్మాణంలో భాగంగా నాణ్యత ప్రమాణాలు పాటించి రోడ్ల నిర్మాణం చేపట్టాలని ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షించాలని సూచించారు రామచిలకల బస్తి లో ప్రస్తుతం రోడ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని వీలైనంత త్వరగా అన్ని రోడ్ల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు డి.ఈ.ఈ. రఫీ వర్క్ ఇన్స్పెక్టర్ రాజు ఎస్.ఎఫ్.ఏ సురేష్ మరియు బిజెపి నాయకులు గూడూరు అవినాష్ రెడ్డి రాంపురం శ్రీనివాస్ అంజి రామాంజి కళ్యాణ్ అమిత్ సుమిత్ నవీన్ స్థానిక బస్తీ వాసులు సుబ్రహ్మణ్యం శివ శ్రీరామ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

